www.quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 187 | శుక్రవారం, మార్చి 29 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8



## కేసీఆర్‌ను వెంటడుతున్న కేసులు

- రాజకీయంగా కోలుకోలేని స్థితిలో పార్టీ
- పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తేనే మనుగడ

**హైదరాబాద్,మార్చి28 క్విక్ టుడే :** అధికారం కోల్పోవడంతో కెసిఆర్ వెంట నడిచిన వారు ఒక్కొక్కరే వీడిపోతున్నారు. కెసిఆర్‌తో ఇంతకాలం ఉన్న బంధాన్ని వారు కేవలం అధికారంతో మాత్రమే ముడి పెట్టుకున్నట్లు తెలుస్తోంది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కసీటు అయినా గెల్చుకుంటేనే బిఆర్ఎస్‌కు ప్రాణం ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ సీఎం కేసీఆర్ వ్యక్తిగతంగా, రాజకీయంగా తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఆయనకు అన్ని దారులు మూసుకుపోయాయన్న ప్రచారం సాగుతోంది. దీనికితోడు అవినీతి, అక్రమాల కేసుల, ఫోన్ ట్యాపింగ్ కేసుల ఉచ్చు తగులుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అయితే పార్లమెంటులో విజయంతో మళ్లీ సర్దుకునే అవకాశం ఉంటుంది. కేసీఆర్ కూడా ఇప్పుడు అలాంటి అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆయన స్వీప్ చేయకున్నా నాలుగైదు సీట్లు తెచ్చుకుని గట్టి ప్రభావం చూపించగలగితే రాజకీయంగా నిలబడతారు. లేకుంటే రాజకీయ సునామిలో కొట్టుకుపోతారు. సెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలై అధికారం కోల్పోయిన భారత రాష్ట్ర సమితి అగ్నిపరీక్షను ఎదుర్కొంటున్నది. పదేండ్లు రాష్ట్రాన్నిఏకచత్రాధిపత్యంతో పాలించిన కేసీఆర్ తన రాజకీయ జీవితంలో ఎన్నడూ లేనంత ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి కోలుకోకముందే లోక్‌సభ ఎన్నికలు పార్టీ మనుగడకే సవాల్ విసురుతున్న పరిస్థితి కనిపిస్తున్నది. లోక్‌సభ ఎన్నికల్లో గణనీయ ఫలితాలు సాధించని పక్షంలో పార్టీ ఉనికి ప్రశ్నార్థకమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దశాబ్దంన్నర పాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేయడంలో కేసీఆర్, నాటి టీఆరెస్ పాత్ర తక్కువేమీ కాదు. రాష్ట్రం సిద్ధించిన అనంతరం అప్రతిహతంగా రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నది. మూడోసారి అనూహ్యంగా పరాజయం పాలయ్యారు. తీవ్రమైన ఓటమి నుంచి ఆ పార్టీ కోలుకోకముందే నాలుగు నెలల స్వల్పకాలంలోనే పార్లమెంట్ ఎన్నికలు ముంచుకురావడం సవాల్‌గా మారింది. కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణంలో ఇరుక్కోవడం ఎన్నికల ముందు ఎజెండా కాగా, ఎన్నికల తర్వాత రాద్ధాంతంగా మారింది. తాజాగా కవిత అరెస్టు, జైలు ఆ పార్టీని మరింత ఇబ్బందుల్లోకి నెట్టాయి. మరో వైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మెడకుచుట్టుకుంటోంది. ఇలాంటి ఇబ్బందికరమైన వాతావరణం నెలకొననగా గోరుచుట్టుపై రోకటిపోటులా పార్టీ నుంచి భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు వలసపోవడం ఇబ్బందిగా మారింది.

మిగతా 2లో...

## ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు

- రైతులు ఆగమైపోతున్నా పట్టింపులేదు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**సిరిసిల్ల,మార్చి 28 క్విక్ టుడే :** కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య విధానాల వల్ల రైతులు ఆగమైపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 15 నుంచి 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని చెప్పారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సారంపల్లిలో ఇటీవల వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను కేటీఆర్ పరిశీలిం చారు. పంటల నష్టంపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2లో...

## ఇంటర్ కాలేజీలకు సెలవుల ప్రకటన

- 30 నుంచి మే 31 వరకు సెలవులు
- ఇంటర్ బోర్డు ప్రకటన



**హైదరాబాద్,మార్చి28 క్విక్ టుడే :** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు సెలవులపై కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఇంటర్ కాలేజీలకు సెలవులు ప్రకటించింది. మార్చి 30వ

మిగతా 2లో...



## న్యాయవ్యవస్థ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నాలు

- న్యాయవ్యవస్థ సమగ్రతను దెబ్బతీసే కుట్రలు
- సుప్రీం ప్రధాన న్యాయమూర్తికి 500 మంది న్యాయవాదుల లేఖ

**న్యూఢిల్లీ,మార్చి28 క్విక్ టుడే :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సుమారు 500 మందికిపైగా న్యాయవాదులు లేఖ రాశారు. న్యాయవ్యవస్థ సమగ్రతను దెబ్బతీసే ప్రయత్నాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ లేఖ రాశారు. న్యాయస్థానాల కోసం నిలబడాల్సిన సమయం ఆసన్నమైందని లేఖలో పేర్కొన్నారు. లేఖ రాసిన వారిలో ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే, మనన్ కుమార్ మిశ్రా, ఆదిష్ అగర్వాల్, చేతన్ మిట్టల్, పింకీ ఆనంద్, హితేష్ జైన్, ఉజ్వల వార్, ఉదయ్ హోల్లా, స్వరూపమా చతుర్వేది, సహా దేశవ్యాప్తంగా 500 మందికిపైగా న్యాయవాదులు లేఖ రాశారు. న్యాయవ్యవస్థ సమగ్రతకు ముప్పు వాటిల్లుతుందని లేఖలో ఈ లాయర్లు ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని 'ప్రత్యేక బృందాలు' న్యాయ పక్రియను ప్రభావితం చేయడానికి.. కోర్టు నిర్ణయాలను ప్రభావితం చేయడానికి 'కొన్ని ప్రత్యేక బృందాలు' ప్రయత్నిస్తున్నాయని న్యాయవాదులు ఆరోపించారు. రాజకీయ ఉద్దేశాలతో ఈ వర్గాలు నిరాధార ఆరోపణలు చేస్తూ న్యాయవ్యవస్థ ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రయత్నిస్తున్నాయని లేఖలో ఆరోపించారు. న్యాయవ్యవస్థపై

మిగతా 2లో...

## న్యాయవాదుల లేఖ వెనుక కాంగ్రెస్


- మండిపడ్డ ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,మార్చి28 క్విక్ టుడే :** ఇతరులను వేధించడం, వారిపై కన్నెర్ర చేయడం కాంగ్రెస్ సం స్కృతి అని ప్రధాని మోడీ విమర్శి ంచారు. దేశంలో న్యాయవ్యవస్థ సమగ్రతను దెబ్బతీసే ప్రయత్నా లు జరుగుతున్నాయని ఆరోపి స్తూ 600 మందికి పైగా లాయ ర్లు సీజేఐ

మిగతా 2లో...

## ట్యాపింగ్ వ్యవహారంలో దర్యాప్తు ముమ్మరం



**హైదరాబాద్,మార్చి28 క్విక్ టుడే :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబ ంధించి సిట్ అధికారులు త్వరలో డీజీపీ, అదనపు డీజీపీ స్థాయి అధి కారులకు నోటీసులు జారీ చేయ నున్నట్లు తెలిసింది. ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రధాన కార్యాలయం లక్డీకా పూల్‌లో ఉన్నప్ప టికీ... గ్రీన్‌ల్యాం డ్స్‌లోని ఎస్ఐబీ కార్యాలయంలో కూడా ఆయనకు ఓ ఛాంబర్ ఉంది. గడిచిన కొన్నేళ్లుగా నిఘా విభాగాధిపతి అక్కడకు రాక పోవడంతో ప్రణీత్ రావు ఈ ఛాంబర్‌తో పాటు పక్కన ఉన్న రూమ్‌ను తన అక్రమ ట్యాపింగ్ వ్యవహారాల కోసం వార్‌రూమ్‌గా వినియోగించుకున్నట్లు

మిగతా 2లో...

## పరిశ్రమలొస్తేనే ఉపాధి అవకాశాలు

- త్వరలో సెగ్మెంట్‌కు సిమెంట్ ఫ్యాక్టరీ
- కొడంగల్ భూముల ధరకు కోకాపేటంత పెరగాలె
- పట్టాభూములకు మాదిరిగా అసైన్డ్ ల్యాండ్స్ కూ పరిహారం
- ముఖ్య నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



**కొడంగల్,మార్చి28 క్విక్ టుడే :** కొడంగల్ మరో కోకాపేట కావాలన్నదే తన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదర్శంగా కొడంగల్‌ను తీర్చిదిద్దుతానని ప్రకటించారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరగాలంటే రైతులు భూములు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్స్ అఫీషియో మెంబర్ హోదాలో కొడంగల్ లో ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కోకాపేటలో ఎకరం వంద కోట్లకు ఎందుకు పలికిందంటే అక్కడ అభివృద్ధి జరిగినందునే అన్నారు. కొడంగల్ లో భూముల ధరలు కూడా కోకాపేటంత పెరగాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే అభివృద్ధికి బాటలు వేస్తున్నామని, కొడంగల్ ను అద్దమోలె మెరిపిద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా కొడంగల్ ను నిలుపుదామని అన్నారు. పట్టా భూములకు ఎంత పరిహారం ఇస్తామో..

మిగతా 2లో...

## ఏసుక్రీస్తు త్యాగానికి నిదర్శనం గుడ్‌ఫ్రైడే

- క్రైస్తవులకు తెలుగు రాష్ట్రాల సీఎంల శుభాకాంక్షలు



**హైదరాబాద్,మార్చి28 క్విక్ టుడే :** గుడ్‌ఫ్రైడే సందర్భంగా తెలుగు రాష్ట్రాల సిఎంలు జగన్, రేవంత్ రెడ్డిలు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, కరుణ సందేశాల తో పాటు క్రీస్తు నేర్పిన సేవ, దయ, సోదరభావం ఇప్పటికీ, ఎప్పటికీ మాన వాళికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు.

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## కెసిఆర్‌ను వెంటడుతున్నా కేసులు

అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలకు పెద్ద సంఖ్యలో సాగుతున్న వలసలు గులాబీ నాయకత్వానికి కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఎన్నికల ఫలితాలు వెలువడగానే బీఆరెస్ ఎమ్మెల్యేలుగా గెలిచిన మాజీ మంత్రి కడియం, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతోందని జోస్యాలు చెప్పడం ప్రారంభించారు. ఇప్పుడు ఆ మాటలే బీఆరెస్‌కు ఇబ్బందిగా మారాయి. నైతికత అంశాన్ని పక్కకుపెడితే తమ ప్రభుత్వ రక్షణకు ఫిరాయింపులను ప్రోత్సహించక తప్పలేదంటూ గేట్లు ఎత్తుతున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. తాజాగా నాగేందర్‌ను సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం రాజకీయ కలవరానికి దారితీసింది. పలువురు సిట్టింగ్ ఎంపీలు కూడా పార్టీని వీడారు. అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. . మెజార్టీ సిట్టింగ్ ఎంపీలు రెండు పార్టీల్లోకి జంప్ అయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో కేసీఆర్ పోరాటం చేస్తున్నారు. 17 ఎంపీ స్థానాలకుగానూ ముగ్గురు సిట్టింగులకు బీఆరెస్ అధినేత అవకాశం కల్పించారు. ఖమ్మం, మహబూబాబాద్, మహబూబ్‌నగర్ స్థానాలు సిట్టింగ్‌లకు ఇచ్చారు. కరీంనగర్ సీటు గత ఎన్నికల్లో పోటీచేసిన బీ వినోద్ కుమార్‌కు అభ్యర్థికి కేటాయించారు. ఇక మిగిలిన 13 స్థానాలు కొత్తవారిని బరిలో దింపారు. ఎంపీ టికెట్ కోసం పార్టీలో కనీస పోటీ లేదని పార్టీ వర్గాల్లోనే చర్చించుకోవడం గమనార్హం. ఓడిపోయే స్థానానికి పోటీ ఎందుకనే అభిప్రాయంతో పలువురు నేతలు ఉన్నారన్న చర్చలూ నడిచాయి. వలసలను నివారించేందుకు బుజ్జగింపులు చేసినా ప్రయోజనం లేకుండా పోతోంది. చేవెళ్ళ టికెట్ రంజిత్ రెడ్డికి బీఆరెస్ ముందుగా డిక్లేర్ చేసినప్పటికీ ఆ పార్టీని కాదంటూ అధికార కాంగ్రెస్‌లో చేరిపోయి ఆ పార్టీ నుంచి పోటీకి సిద్ధమయ్యారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పార్టీ మారుతున్నారని తెలిసి ఆయనను బలవంతంగా కేసీఆర్ దగ్గరికి తీసుకెళ్ళి బుజ్జగించినా.. ఆ తర్వాత బీజేపీలో చేరిపోయారు. ఆ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా మారిపోయారు. తనకు ప్రజాభిమానం ఇంకా మెండుగా ఉందని నిరూపించుకుంటే కొంతకాలం రాజకీయంగా నిలబడతారు. కానీ అక్రమాలు, ఆర్థిక కేసులు మాత్రం వదలవని గుర్తించాలి.

## న్యాయవ్యవస్థ

తప్పుడు కథనాలను ప్రచారం చేయడంతో పాటు, ప్రస్తుత విచారణలను కించపరచడం.. న్యాయస్థానాలపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారని న్యాయవాదులు లేఖలో ప్రస్తావించారు. న్యాయవ్యవస్థను ప్రభావితం చేయడానికి, న్యాయస్థానాలను అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థ సమగ్రతను కాపాడేందుకు ఈ దాడులకు వ్యతిరేకంగా రక్షణ చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్‌ను కోరారు. సవాళ్లను పరిష్కరించడంలో నిర్ణయాత్మక నాయకత్వాన్ని కోరుతూ.. ప్రజాస్వామ్యానికి బలమైన స్తంభంగా ఉండేలా న్యాయవ్యవస్థకు మద్దతుగా ఐక్యంగా నిలబడాలని లేఖలో న్యాయవాదు కోరారు.

## ఇంటర్ కాలేజీలకు సెలవుల ప్రకటన

తేదీ నుంచి అన్ని ఇంటర్ కాలేజీలకు సెలవులు ప్రకటించింది. ఇంటర్ బోర్డ్ ప్రక టన ప్రకారం.. మార్చి 30వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు సెలవులు ఉంటాయి. మళ్లీ జూన్ 1వ తేదీన కాలే జీలు తెరుచుకుంటాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ ఇంటర్ కాలేజీలకు ఈ సెలవులు వర్తిస్తాయని ప్రభుత్వం తెలిపింది. ఇంటర్ బోర్డు ఆదేశాలను పాటిం చకుండా.. ఏ కాలేజీ అయినా విద్యార్థులకు క్లాస్‌లు నిర్వ హించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అధికారులు. వచ్చే విద్యా సంవత్సరానికి ఇంటర్ బోర్డు ఆదేశాలకు అనుగుణంగా అడ్మిషన్ల పక్రియ చేపట్టాలని ఆదేశించింది ఇంటర్ బోర్డు. అడ్మిషన్ల కోసం తేదీలను ప్రకటించినప్పుడే ప్రవేశాల పక్రియ చేపట్టాలని స్పష్టం చేసింది ఇంటర్ బోర్డు.

## ట్యాపింగ్ వ్యవహారంలో

తేలింది. ఆ చాంబర్ ఇతరులు విని యోగించాంటే కచ్చితంగా నిఘా విభాగాధిపతి, డీజీపీ అనుమతి తీసుకోవాల్సి ఉం టుంది. కాబట్టి అప్పట్లో ఏ కారణం చెప్పి ఈ అనుమతి తీసుకున్నారు? ట్యాపింగ్ వ్యవహారాలు తెలిసే అను మతి ఇచ్చారా? లాంటి సందేహాలు నివృత్తి చేసుకోవ డానికి గాను వీరికి నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతన్నల కస్టడీ పిటిషన్లతో పాటు ఈచట్టాన్ని జోడిస్తూ మెమోను కూడా అధికారులు కోర్టులో దాఖలుచేశారు. హార్డ్‌డిస్క్‌ల విధ్వంసంలో ప్రణీత్‌రావుతో కలిసి పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ కైతోజు కృష్ణను ఈ కేసులో సాక్షిగా చేర్చారు.

## పరిశ్రమలొస్తేనే....

అసైన్డ్ ల్యాండ్స్ కు కూడా అంతే ఇస్తామని, ఈ విషయాన్ని తాను అధికారులకు చెప్పినట్టు సీఎం తెలిపారు. కొడంగల్ లో అభివృద్ధి జరగకపోవడంతోనే ప్రజలు తాండూరు, రాయిచూర్, పరిగి, హైదరాబాద్, మహబూబ్ నగర్ కు పోతునారని, ఇక్కడ అభివృద్ధి చేసుకుంటే ఆ పట్టణాల వాళ్లే మన దగ్గరకు వస్తారని అన్నారు. తనను కొడంగల్ ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని, తాను రాకున్నా 33 వేల ఓట్ల మెజార్టీ ఇచ్చి గెలిపించి అసెంబ్లీకి పంపారని, ముఖ్యమంత్రిని అయి వచ్చానని అన్నారు. వచ్చిన అవకాశాన్ని ఈ ప్రాంత అభివృద్ధికి వినియోగిద్దామని చెప్పారు.

## ఏసుక్రీస్తు త్యాగానికి...

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి యేసు క్రీస్తు త్యాగాన్ని ధైర్యాన్ని గుర్తు చేసుకున్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆయన క్రైస్తవులకు శుభాకాం క్షలు తెలియచేశారు. శాంతి, కరుణ సందేశాలతో పాటు క్రీస్తు నేర్పిన సేవ, దయ, సోదరభావం ఇప్పటికీ, ఎప్పటికీ మానవాళికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆయన అన్నారు. క్రీస్తు త్యాగాల జ్ఞాపకంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదర సోదరీమణులందరూ ఘనంగా జరుపుకోవాలని సిఎం రేవంత్ సూచించారు.

## న్యాయవాదుల లేఖ వెనక

జస్టిస్ డీవై చంద్రచూ డ్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే. రాజకీయ నేతలకు సంబంధించిన కేసుల్లో కోర్టు తీర్పులను ప్రభావితం చేసేందుకు కొన్ని స్వార్థమూకలు ఒత్తిడి వ్యూహాలను అమలుచేస్తున్నాయని అందులో ప్రస్తావించారు. ఈ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ.. కాంగ్రెస్ వెనక ఉండి నడిపస్తోందిన మండిపడ్డారు.

## ఇది కాంగ్రెస్ తెచ్చిన

అనంతరం మీడియాతో మాట్లా డుతూ.. రైతుల్లో భరోసా నిపండానికి క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని, ఇప్పటిరకు చేయలేదని విమర్శించారు. రైతుబంధుకు కేసీఆర్ సర్కార్ రూ.7 వేల కోట్లు సిద్ధంచేసిందని, కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి పంటసాయాన్ని ఆపిందని చెప్పారు. తాము రైతుల కోసం ఉంచిన డబ్బులను కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టర్లకు ఇచ్చిందన్నారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ హుండీ రూ. 70 వేలు



**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం ( దేవాదాయ ధర్మాదాయ శాఖ ) లో హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం ఉదయం 10 గంటలకు జరిగింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో ( దేవాదాయ ధర్మాదాయ శాఖ ) అధికారులు ఎండోమెంట్ ఆఫీసర్, మేడిపల్లి, పీర్జాదిగూడ, పర్వాతాపూర్ కాలనీల్లోని పెద్దల సమక్షంలో లెక్కింపు కొనసాగింది. ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, డైరెక్టర్ల ఆధ్వర్యంలో హుండీ లెక్కించగా మొత్తం రూ. 70,632 ఆదాయం వచ్చింది. ఈ సందర్భంగా శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లెక్కింపు కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్, ఈవో రమాదేవి, చైర్మన్ పన్నాల శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలు జంగా చారి, లోడే పవన్ గౌడ్, ఎర్ర ఐలేష్ యాదవ్, బర్ల నాగరాజు, గ్రామ పెద్దలు రామస్వామి, ఎం.నరహరి రెడ్డి, ఎస్. శ్రీకాంత్, కీర్తన్య, వినోద్ కుమార్ పంతులు, హైమావతి క్లర్క్, లక్ష్మీకాంత్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

### కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో ఆత్మకూరు మండలం నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గెలిచిన వంద రోజుల్లోనే చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆలేరు నియోజకవర్గం లో భారీ మెజార్టీతో బీర్ల ఐలయ్యని గెలిపించినట్టుగానే ఎంపీ ఎలక్షన్స్ లో భారీ మెజార్టీ ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఆత్మకూరు మండలం టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు తవిటి వెంకటేష్, టిఆర్ఎస్ పార్టీ మండల మహిళా ప్రధాన కార్యదర్శి తవిటి లక్ష్మీ, కోరే చంద్రం, మల్ల శ్రీశైలం, బండ సత్తయ్య తదితరులు బిఅరెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ లోకి చేరారు.


## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట

### మొగిలి పాకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య





**యాదాద్రి భువనగిరి, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలి పాక గ్రామంలో శ్రీ భ్రమరాంబ కేతమ్మ సహిత మల్లికార్జున స్వామి, ఎల్లమ్మ, మైసమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఆలయ ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయ నిర్వహకులు బీర్ల ఐలయ్యకి భారీ గజమాల, కోలాటంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఆ తర్వాత బీర్ల ఐలయ్యని ఘనంగా సన్మానించారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# ‘చేతులు నరకండి’ అన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే.. కేసు నమోదు



**భోపాల్:** ‘చేతులు నరకండి’ అని కాంగ్రెస్ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఆయనపై కేసు నమోదైంది. మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్ సింగ్ భూరియా మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రత్లాం–జాబువా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాంతిలాల్ బహూరియాకు మద్దతుగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థిని అనితా చౌహాన్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. ఆమెకు చెందిన భిలాలా వర్గాన్ని దొంగలు, దోపిడీదారులుగా అభివర్ణించారు. ‘ఓట్లు చీల్చేవారు, జేఏవైఎస్ (జై ఆదివాసీ యువశక్తి సంఘటన్) గురించి ఎవరైనా మాట్లాడితే, వారి చేతులు నరికివేయండి. వారిని విడిచిపెట్టవద్దు. వారితో అలాగే ప్రవర్తించండి. అప్పుడే వారు మిమ్మల్ని గుర్తిస్తారు’ అని అన్నారు.కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్ సింగ్ భూరియా చేసిన ఈ వివాదస్పద వ్యాఖ్యల వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఆయన ఉల్లంఘించినట్లు ఆరోపణలు వచ్చాయి. బీజేపీ నేతల ఫిర్యాదుపై ఈసీ స్పందించింది. దీంతో పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## మనువాదుల నుంచి బెదిరింపు లేఖ అందుకున్నా : ప్రియాంక్ ఖర్గే




**హైదరాబాద్ :**తనకు మనువాదుల నుంచి ఇటీవల బెదిరింపు లేఖ వచ్చిందని కాంగ్రెస్ నేత ప్రియాంక్ ఖర్గే గురువారం వెల్లడించారు. దళితులు రాజకీయాల్లో ఉండరాదని ఈ లేఖలో బెదిరించారని దుయ్యబట్టారు. కలబురగిలో ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా సాగాలని స్థానిక ఎంపీ చెబుతున్నారని, సీబీఐ, ఈడీ, ఐటీ, ఈసీ వంటి యంత్రాంగమంతా వారి గుప్పిట్లోనే ఉంటే ఇంకా ఆయనకున్న అభ్యంతరాలేంటో తనకు అర్థం కావడం లేదని బీజేపీ తీరుపై ప్రియాంక్ ఖర్గే విరుచుకుపడ్డారు.ఇక తనకు ఇటీవల మరో బెదిరింపు లేఖ వచ్చిందని దళితులు రాజకీయాల్లోకి రాకూడదని, సమాజంలో పైకి ఎదగకూడదని, మీరు ఇలా మాట్లాడుతూ ఉంటే మిమ్మల్ని మేం ఎన్‌కౌంటర్ చేస్తామని లేఖలో బెదిరించారని ఖర్గే వివరించారు. ఈ ఘటనకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు చేశామని తెలిపారు.కర్నాటకలోని 28 లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 26, మే 7న రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 26 స్థానాల్లో గెలుపొందగా కాంగ్రెస్, జేడీఎస్ ఒక్కో స్థానానికి పరిమితమయ్యాయి. ఇక ఏప్రిల్ 19 నుంచి ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనుండగా జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

## రేవంత్ రెడ్డి పక్కన ఉన్నోళ్లే ఫోన్ ట్యాపింగ్ చేశారు.. కాంగ్రెస్ నేత బక్క జడ్సన్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** తెలంగాణలో కొనసాగుతోన్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కాంగ్రెస్ నేత బక్క జడ్సన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పక్కన ఉన్నోళ్లే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని జడ్సన్ మీడియాకు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ 4 లక్షల సిమ్‌ల కొనుగోళ్ల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓఎస్‌డీ చంద్రశేఖర్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి ఉన్నారు. సీపీ ఆఫీసుకు వెళ్లి 4 లక్షల సిమ్‌ల వ్యవహారం బయటపెట్టిన తర్వాత మాకే చుట్టుకునే అవకాశం ఉందని అలెర్ట్ అయ్యారు. తమకు విరుద్ధంగా మాట్లాడుతున్నాడని చెప్పి పార్టీకి 34 ఏళ్ల పాటు సుదీర్ఘ సేవలు అందించిన కాంగ్రెస్ దళిత నాయకుడైన తనకు షోకాజ్ నోటీసులు జారీ చేశారని జడ్సన్ ఆవేదన వ్యక్తం చేశారు.తానేం పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదు. రాహుల్‌కు మోదీ శత్రువు. మన బ్యాంకు ఖాతాలన్నీ మోదీ సీజ్ చేశారు. అలాంటి మోదీని పట్టుకుని బడా భాయ్ అని అన్నది రేవంత్ రెడ్డినే కదా..? అది కదా యాంటీ అంటే..? వీటన్నింటికి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఆత్మగౌరవం వదిలేసి బతకాలంటే తాను బతకలేను అని జడ్సన్ స్పష్టం చేశారు.

## కాషాయ కూటమితో కలిసేది లేదు : ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్




**న్యూఢిల్లీ :**లోక్‌సభ ఎన్నికల అనంతరం కేంద్రంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే తాము కాషాయ కూటమితో చేతులు కలపబోమని ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ గురువారం స్పష్టం చేశారు. తాము పోటీ చేసే మూడు స్థానాల్లో ఏఐయూడీఎఫ్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాము ఎన్డీయే కూటమిలో చేరి ప్రభుత్వంలో భాగస్వామ్యం కాబోమని, తాము లౌకిక పార్టీలతోనే కొనసాగుతామని బద్రుద్దీన్ అజ్మల్ తేల్చిచెప్పారు. విపక్ష ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షాల మధ్య విభేదాలపై ఆందోళన వ్యక్తం చేశారు.సీట్ల సర్దుబాటు విషయంలో విపక్ష పార్టీల కుమ్ములాట బీజేపీకి లబ్ధి చేకూరుస్తుందని అన్నారు. ఆప్, టీఎంసీ వంటి పెద్ద పార్టీలు వేర్వేరుగా పోటీ చేయడం బీజేపీకి లాభిస్తుందని చెప్పారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో యూపీ, బిహార్‌లో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగులుతుందని ఆయన అంచనా వేశారు. పాలక పార్టీ ఈడీ, సీబీఐలతో విపక్షాలను వెంటాడినా రాజకీయ వాతావరణం బీజేపీకి వ్యతిరేకంగా ఉందని అన్నారు.తమ బ్యాంకు ఖాతాల్లో కాషాయ పాలకులు రూ. 15 లక్షలు వేస్తారని ఊహించిన ప్రజలకు నిరాశ ఎదురైందని వ్యాఖ్యానించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నిస్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు వారు 400కు పైగా స్థానాలను కోరుకుంటున్నారని, వారి కల ఎన్నడూ నెరవేరబోదని వ్యాఖ్యానించారు. ఇక అసోంలో 14 లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 19, 26, మే 7 తేదీల్లో మూడు దశల్లో పోలింగ్ జరగనుంది.

## రైలు కింద పడి ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్య



**వరంగల్ :** ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఓ ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతుంది.జనగామ కలెక్టరేట్‌లోని పంచాయతీరాజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగి రావుల రవి గురువారం వరంగల్ సమీపంలోని ధర్మారం వద్ద రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ఆయన గత కొంత కాలంగా జనగామ కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుర్లు, కుమారుడు ఉన్నారు.

# వందల సంఖ్యలో గోవుల తరలింపు

**- కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు - రంజాన్ నేపథ్యంలో ఇతర రాష్ట్రాలకు పశువులు**



**క్విక్ టుడే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు, అశ్వాపురం మండలాలలో గత నెల రోజుల నుండి వందల సంఖ్యలో గోవులను ఇతర గ్రామాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. చర్ల మండలంలో ప్రతి వారానికి రెండు రోజులు భారీ గా జరిగే సంతలో వివిధ వస్తువులపై క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ఈ క్రమంలో చత్తీస్గఢ్ రాష్ట్రంలో నుండి కుంట చెర్ల ప్రాంతాల నుండి వందల సంఖ్యలో అతి తక్కువ ఖరీదు గోవులను కొనుగోలు చేసి గుట్టు చప్పుడు కాకుండా చర్ల దుమ్ముగూడెం మండలాల గోదావరి పరివాహక గ్రామాల సరిహద్దు ల నుండి తరలించి మణుగూరు అశ్వాపురం మండలాలకు చేరుకొని అక్కడి నుండి కంటైనర్ లేదా లారీలలో డీసీఎం వ్యాన్లలో గోవులను హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. గోవులను తరలిస్తున్న ముఠా నాయకుల మధ్య పరిచయాల్లో భాగంగా రాజకీయ పార్టీ నాయకులు, కొందరు విలేకరులు, కొందరు అధికారులకు సైతం ముడుపులు ముడుతున్నాయని ప్రజలుచర్చించు కుంటున్నారు. హిందూ దేశంలో భారతీయులందరూ గోమాతను దైవంగా పూజిస్తూ ప్రతిరోజు పూజలు చేస్తారని, అలాంటి దైవంతో భావిస్తున్న గోవుల అక్రమ తరలింపు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో గోసంతతి కనుమరుగై రానున్న భావితరాలకు గోవులు ఇలా ఉంటాయని బొమ్మ వేసి చూపించాల్సిన దుస్థితి ఏర్పడుతుందని గో వులను ఆరాధ్య దైవంగా పూజించే భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. రోజుల తరబడి వందల సంఖ్యలో గోమాతలను అక్రమంగా తరలిస్తుంటే అధికారుల కళ్లకు కనిపించడం లేదా అని ఆయన మండిపడుతున్నారు. ముడుపులకు ఆశపడి కొందరు అధికారులు, నాయకులు, విలేకరులు అక్రమంగా తరలిస్తున్న గోవుల ముఠా నాయకులను ఎదురు తిరిగి అడ్డుకుంటే వారికి నయానా భయానా చెల్లించి ధైర్యంగా ఇతర జిల్లాలకు గోవుల వ్యాపారం మూడు పూలు ఆరు కయలుగా. వెలసిల్లుతున్నాయని అన్నారు. ఏది ఏమైనా హిందూ సాంప్రదాయంలో గోవుల వధ ను పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పోలీసు యంత్రాంగం అక్రమంగా తరలిస్తున్న గోవులను కాపాడాలని అలాగే ముఠా నాయకులను, వారికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరిని చట్టపరంగా శిక్షించాలని కోరారు.

# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్**





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి (క్విక్ టుడే) :** లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ లోని వి సి హాల్ లో నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఫారం 12 ని వినియోగించుకోవాలన్నారు. ఇందుకు గాను సీఈఓ కార్యాలయపు వెబ్ సైట్ నందు ఉన్న పోస్టల్ బ్యాలెట్ కు సంబందించిన వివరాలను ఎన్ ఐ సి ద్వారా పొందుపరిచి పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ క్రమంలో ప్రతి జిల్లా అధికారి తమ కార్యాలయ సిబ్బంది తో సహా తమ వివరాలను పొందు పరిచే బాధ్యత కార్యాలయ అధికారి, నోడల్ అధికారిదేనని కలెక్టర్ స్పష్టం చేసారు. మే 6వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు తీసుకుంటామన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి, ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటింగ్ వేసేవిధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేశన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, పొలిసు అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎంఆర్ఎఫ్ హర్ష టైర్స్ షోరూమ్ ప్రారంభం

**పీర్జాదిగూడలో ప్రారంభించిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి**





పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాంచందర్ సింగ్ కాలనీ యందు జక్క దేవేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన “ఎంఆర్ఎఫ్ హర్ష టైర్స్” షోరూమ్ ప్రారంభంభోత్సవ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ సంస్థ ప్రతినిధులు జాకబ్ సి జాకబ్, అమర్నాథ్, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంఆర్ఎఫ్ టైర్లు భారత దేశంలో అత్యుత్తమమైన మంచి నాణ్యతతో ఎక్కువకాలం మన్నే కఠినమైన భూబాగాలను సైతం తట్టుకునే విధంగా ఉండటంతో ఎంఆర్ఎఫ్ అంటే దేశంలో టైర్లకు దాదాపు పర్యాయపదంగా మారిందన్నారు. హర్ష టైర్స్ తమ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ మరింత అభివృద్ధి చెందాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి,డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, మంద సంజీవ రెడ్డి, కార్పొరేటర్లు సుభాష్ నాయక్, మద్ది యుగంధర్ రెడ్డి, కౌడే పోచయ్య, ఏంపల్ల అనంతరెడ్డి, పద్మారెడ్డి, కో ఆప్షన్ ఇర్ఫాన్,నాయకులు బండారి రవీందర్, లేతాకుల రఘుపతి రెడ్డి, కుర్ర శ్రీకాంత్ గౌడ్, ఆలవాల దేవేందర్ గౌడ్, పప్పులు అంజిరెడ్డి, జావీద్ ఖాన్, ఏనుగు మనోరంజన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, హాజరై శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ప్రశాంతంగా ముగిసిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక.. 99.86 శాతం పోలింగ్ నమోదు

**మహబూబ్‌నగర్ :**మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ ఎన్నికల్లో 99.86 శాతం ఓటింగ్ నమోదైంది.



మొత్తం1439 మందికి గానూ 1437 మంది స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగర్‌క ర్నూలు, నారాయణపేట కేంద్రాల్లో ఇద్దరు మాత్రమే ఓటు హక్కును వినియో గించుకోలేదు. మొత్తం 10 పోలింగ్ కేంద్రాలకు గానూ 8 కేంద్రాల్లో 100 శాతం ఓటింగ్ నమోదైంది. ఏప్రిల్ 2వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణ రెడ్డి రాజీనామా చేసి కల్వకుర్తిలో ఎమ్మెల్సీగా గెలవడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్ నుంచి మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ నవీన్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి జీవన్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నారు.

## కేంద్రంలో బీజేపీ వస్తే ప్రాథమిక హక్కులు కోల్పోతాం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్ :**కాంగ్రెస్ నేత వివేక్ వెంకటస్వామి కుటుంబానికి పేద ప్రజల బాధలు తెలియవని నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆస్తులు కాపాడుకోవడం వివేక్ వెంకటస్వామి కుటుంబం ఆరాటపడుతుందని విమర్శించారు. గోదావరిఖనిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాల్క సుమన్, కొప్పుల ఈశ్వర్‌తో కలిసి గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ వస్తే ప్రాథమిక హక్కులు కోల్పోతామని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల తీసివేతకు కేంద్రం కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు. బీజేపీ గెలిస్తే బహజనులు సర్వహక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.

# భారీగా పెరిగిన ఇండ్ల అమ్మకాలు..
## మూడు నెలల్లో 14 శాతం వృద్ధి

**న్యూఢిల్లీ :** హైదరాబాద్‌సహా దేశంలోని 7 ప్రధాన నగరాల్లో ఈ జనవరి-మార్చిలో జరిగిన ఇండ్ల అమ్మకాలపై ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ అనరాక్ బుధవారం ఓ నివేదికను విడుదల చేసింది. హైదరాబాద్, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై-ఎంఎంఆర్, పుణె, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా హౌజింగ్ సేల్స్‌పై ఈ రిపోర్టు వచ్చింది. అయితే ఓవరాల్‌గా గతంతో పోల్చితే 14 శాతం వృద్ధి కనిపించినా.. ఈ ఏడు నగరాల్లో ఢిల్లీ-ఎన్‌సీఆర్, కోల్‌కతా, చెన్నైల్లో సేల్స్ పడిపోయినట్టు తేలింది. కాగా, ఈసారి ఈ 7 నగరాల్లో 1,30,170 ఇండ్లు అమ్ముడయ్యాయి. నిరుడు ఇదే వ్యవధిలో 1,13,775 యూనిట్లుగానే ఉన్నాయి. హైదరాబాద్‌లో టాప్‌తాజా రిపోర్టులో గతంతో పోల్చితే హైదరాబాద్‌లోనే ఇండ్ల అమ్మకాలు అత్యధికంగా పెరిగినట్టు తేలింది. నిరుడు జనవరి-మార్చిలో 14,280 యూనిట్లు అమ్ముడైతే.. ఈ ఏడాది జనవరి-మార్చిలో 19,660 యూనిట్ల విక్రయాలు జరిగాయి. ఫలితంగా 38 శాతం వృద్ధి నమోదైంది. ఆ తర్వాత ముంబై-ఎంఎంఆర్‌లో సేల్స్ ఎక్కువగా పెరిగాయి.



24 శాతం వృద్ధితో 34,690 యూనిట్ల నుంచి 42,920 యూనిట్లకు ఎగిశాయి. పుణేలోనూ 15 శాతం ఎగబాకి 19,920 యూనిట్ల నుంచి 22,990 యూనిట్లకు పెరిగాయి. ఇక బెంగళూరులో 14 శాతం వృద్ధి కనిపించింది. 15,660 యూనిట్ల నుంచి 17,790 యూనిట్లకు చేరాయి. అయితే ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో 9 శాతం పతనమై 17,160 యూనిట్ల నుంచి 15,650 యూనిట్లకు పరిమితమయ్యాయి. కోల్‌కతాలోనూ 9 శాతం క్షీణతతో 6,185 యూనిట్ల నుంచి 5,650 యూనిట్లకు పడిపోయాయి. ఇక చెన్నైలో 6 శాతం దిగజారి 5,880 యూనిట్ల నుంచి 5,510 యూనిట్లకు దిగొచ్చాయి. పెరిగిన ధరలుఈ జనవరి-మార్చిలో ఇండ్ల ధరలు సగటున 10-32 శాతం పెరిగాయని అనరాక్ తెలియజేసింది. ఈ క్రమంలోనే మార్కెట్‌లో డిమాండ్ బలంగా కొనసాగుతున్నట్టు పేర్కొన్నది. ముఖ్యంగా గడిచిన పదేండ్లలో రూ.1.5 కోట్లు, ఆపై ధర కలిగిన ఇండ్లకు డిమాండ్ ఈ జనవరి-మార్చిలో ఉన్నంతగా ఎప్పుడూ లేదని, బాగా అమ్ముడుపోయాయని అనరాక్ చైర్మన్ అనుజ్ పురి తెలిపారు. ఇండ్ల విక్రయాలు ఈసారి బాగా జరిగాయని సిగ్నేచర్ గ్లోబల్ చైర్మన్ ప్రదీప్ అగర్వాల్ సైతం చెప్పారు. అటు కొనుగోలుదారుల నుంచి ఇటు ఇన్వెస్టర్ల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉన్నట్టు ఆయన స్పష్టం చేశారు. ప్రీమియం, అల్ట్రా-లగ్జరీ ఇండ్లకు గతంతో పోలిచ్తే ఆదరణ బాగున్నట్టు గురుగ్రామ్‌కు చెందిన క్రిసుమి కార్పొరేషన్ ఎండీ మోహిత్ జైన్ వెల్లడించారు.

# ఏప్రిల్‌లో ఆవిష్కరించే స్మార్ట్ ఫోన్లు ఇవే..!

**న్యూఢిల్లీ :**ఇప్పుడు ప్రతి ఒక్కరి వద్ద స్మార్ట్ ఫోన్ ఉండటం సర్వసాధారణం.. అందునా 5జీ సేవలతో అవసరమైన డేటా, ఆకర్షణీయ ఫీచర్లతో స్మార్ట్ ఫోన్లను అందుబాటులోకి తెస్తున్నాయి స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థలు. వచ్చేనెలలో పలు సంస్థలు తమ స్మార్ట్ ఫోన్లను ఆవిష్కరించేందుకు సిద్ధం అయ్యాయి. వాటి వివరాలు తెలుసుకుందామా..!ఒప్పో ఫైండ్ ఎక్స్7 అల్ట్రా లాంచింగ్ ఇలాప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఒప్పో తన ఒప్పో ఫైండ్ ఎక్స్7 అల్ట్రా ఫోన్ ఆవిష్కరి ంచనున్నది. వచ్చేనెల ద్వితీయార్థంలో రానున్నది. క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 8 జెన్3 చిప్‌సెట్ ప్రాసెసర్, 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరాతోపాటు క్వాడ్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది.3న మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఆవిష్కరణప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్‌ను ఏప్రిల్ మూడో తేదీన ఆవిష్కరిస్తుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 7 జెన్ 3 చిప్ సెట్ తో వస్తుంది. ఏఐ అనేబుల్ కెమెరా సెటప్ ఉంటుంది. దీని ధర రూ.30 వేల లోపు ఉంటుందని తెలుస్తున్నది.125 వాట్ల వైర్డ్, 50వాట్ల వైర్ లెస్ చార్జింగ్ మద్దతుతో 4500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో



వస్తున్నది.ఏప్రిల్ ఒకటో తేదీన వన్‌ప్లస్ నార్డ్ సీఈ4ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ తయారీ సంస్థ వన్ ప్లస్ తన మిడ్ రేంజ్ వన్ ప్లస్ నార్డ్ సీఈ4 ఫోన్‌ను ఏప్రిల్ ఒకటో తేదీన ఆవిష్కరిస్తుంది. క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 7 జెన్ 3 చిప్ సెట్ ప్రాసెసర్‌తో ఈ ఫోన్ వస్తోంది. 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. 50-మెగా పిక్సెల్ సోనీ ఎల్వైటీ 600 ప్రైమరీ రేర్ సెన్సర్ విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) మద్దతుతో డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది.శాంసంగ్ మిడ్ రేంజ్ ఫోన్ గెలాక్సీ ఎం55 ఇలాదక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ శాంసంగ్ తన శాంసంగ్ గెలాక్సీ ఎం55 ఫోన్‌ను ఏప్రిల్ ప్రారంభంలో ఆవిష్కరిస్తుంది. ఓక్టాకోర్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 7 జెన్ 1 చిప్ సెట్, 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు అమోలెడ్ డిస్ ప్లే, 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటుంది. 50-మెగా పిక్సెల్ మెయిన్ కెమెరాతో కూడిన ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది.రెండో తేదీన రియల్ మీ 12ఎక్స్ 5జీ లాంచింగ్చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ 12ఎక్స్ 5జీ ఫోన్ ను ఏప్రిల్ రెండో తేదీన ఆవిష్కరించనున్నది. ఈ ఫోన్ రూ.12 వేల లోపు ధరకే అందుబాటులో ఉంటుంది. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, ఐపీ54 స్ప్లాష్ రెసిస్టెన్స్ అండ్ రెయిన్ వాటర్ స్మార్ట్ టచ్ కలిగి ఉంటుంది. డ్యుయల్ స్పీకర్స్ కూడా ఉంటాయి.వచ్చేనెల మూడోవారంలో ఐక్యూ జడ్9ఎక్స్‌ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఐక్యూ తన ఐక్యూ జడ్9ఎక్స్ ఫోన్ ను వచ్చేనెల రెండో వారం తర్వాత ఆవిష్కరిస్తుంది.

# కాంగ్రెస్ నేతల జేబుల్లోకి రైతుల సొమ్ము

## బీఆర్ఎస్



**హైదరాబాద్ :**తెలంగాణ రైతుల సొమ్ము కాంగ్రెస్ నేతల జేబుల్లోకి వెళ్తున్నదని బీఆర్ఎస్ పార్టీ అనుమానం వ్యక్తం చేసింది. కరువు పరిస్థితులతో రైతులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పదే పదే ఢిల్లీకి వెళ్లడం దీనికి ఊతమిస్తుందని అభిప్రాయపడింది. ఈ మేరకు రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ట్విట్టర్ (ఎక్స్ ) వేదికగా వివరించింది.ట్విట్టర్‌లో ఏమున్నది అంటే.. వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా రైతులకు ప్రతి సీజన్‌లో పెట్టుబడిసాయం అందించేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చింది. ప్రతి ఏడాది నవంబర్- డిసెంబర్ మధ్యలో దాదాపు 7 వేల కోట్ల నగదును రైతుల ఖాతాలో జమ చేసేది. గత ఏడాది కూడా ఇలాగే రైతుబ ంధు డబ్బులు పంచేందుకు అంతా సెట్ చేసుకుంది. కానీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా రైతుబంధు డబ్బులు పంపిణీ చేసేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వలేదు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు నిధులను అందజేస్తామని కాంగ్రెస్ రైతులకు హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినా కూడా దాని గురించి పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు రైతుబంధు డబ్బులను జమ చేయలేదు. డిసెంబర్ చివరి నాటికి రైతులకు పెట్టుబడి సాయం అందజేస్తామని డిసెంబర్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు. కానీ డబ్బులు జమ చేయలేదు. మళ్లీ ఫిబ్రవరిలో కూడా ఇలాంటి హామీనే ఇచ్చారు. మొదట మార్చి 15వ తేదీన రైతుబంధు డబ్బులు జమచేస్తామని చెప్పారు. ఆ తర్వాత ఆ డెడ్‌లైన్‌లో మార్చి 31వ తేదీకి మార్చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రూ.18,118 కోట్ల అప్పులను తీసుకొచ్చింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీస్, హడ్కోలను తాకట్టు పెట్టింది. ఇది కాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమీకరించిన రూ.8వేల కోట్ల విలువైన ధాన్యాన్ని కూడా ఇతర రాష్ట్రాలకు అమ్మేసింది.


పెద్ద ఎత్తున లోన్లు తీసు కోకుండానే గత ప్రభుత్వం రైతుబంధు డబ్బులను జమ చేసి ంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇప్పటికీ రైతులకు పెట్టుబడి సాయం పూర్తిగా అందించలేదు.కాంగ్రెస్ పార్టీ ఖా తాలు నిలిచిపోయాయని.. తాము ప్రచారానికి డబ్బులు ఖర్చు పెట్టలేకపోతున్నామని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ప్రెస్‌మీట్ పెట్టి మరీ గతంలో చెప్పారు. కానీ ముంబైలో భారత్ జోడో యాత్ర పేరుతో భారీ ర్యాలీలు నిర్వహించారు. అలాగే తెలంగాణలోనూ పెద్ద ఎత్తున సభలు పెట్టారు. దీన్ని బట్టి చూస్తుంటే తెలంగాణ రైతుల సొమ్మును కాంగ్రెస్ పార్టీ నేతల జేబుల్లోకి మళ్లిస్తున్నారనే అను మానం కలుగుతోంది. రాష్ట్రంలో రైతులు కరువుతో బాధ పడుతున్నప్పటికీ.. సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు మాటి మాటికి ఢిల్లీ వెళ్లడం ఈ అనుమానాలకు బలాన్ని చేకూరుస్తున్నది.

# మధుమేహులకు మేలైన స్నాక్స్ ఇవే..!

**న్యూఢిల్లీ :**దేశీ స్నాక్స్ మంచి ఫ్లేవర్‌తో పాటు పలు వెరైటీల్లో కోరుకున్న రుచుల్లో లభిస్తాయి. రకరకాల ఫుడ్ ఆప్షన్లు ఉన్నా ఆరోగ్యానికి మేలు చేసే స్నాక్స్‌ను ఎంపికచేసుకోవడం అంత సులభం కాదు. ముఖ్యంగా మధుమేహులకు సరైన స్నాక్స్ ఎంచుకోవడం కష్టం. అయితే ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగకుండా ఉండే ఆహార పదార్థాలను మధుమేహులు తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను నియంత్రిస్తూనే శరీరానికి అవసరమైన పోషకాలను అందించే ఆహార పదార్థాలను ఎంపిక చేసుకోవాలి. బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను నియంత్రిస్తూ, సరైన పోషకాలతో కూడిన ఐదు సులభమైన స్నాక్స్‌ను పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. వీటిలో ముఖ్యంగా చిక్‌పీ ఛాట్ ఎంతో టేస్టీగా ఉండటంతో పాటు ఆరోగ్యానికీ మేలు చేస్తుంది.శనగలతో చాట్ మసాలా తీసుకోవడం ద్వారా రక్తంలో షుగర్ లెవెల్స్ నిలకడగా ఉండటంతో పాటు ఎక్కువ సేపు ఆకలి వేయకుండా ఉంటుంది. ఇందులో ఆనియన్స్, టమాట, కీరా దోస, స్వీట్ కార్న్ వంటివి అవసరమైన పోషకాలను, యాంటీఆక్సిడెంట్స్‌ను అందించడమే కాకుండా చాట్‌ను లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉండేలా చేస్తాయి.



# దూసుకుపోతున్న దేశీయ గేమింగ్ రంగం.. రెండింతలు పెరిగనున్న ఆదాయం



**న్యూఢిల్లీ :** దేశీయ గేమింగ్ రంగం దూసుకుపోతున్నది. 2028 నాటికి దేశీయ గేమింగ్ రంగ సంస్థల ఆదాయం రెండింతలు పెరిగి 6 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని సర్వే అంచనావేస్తున్నది. 2023లో 1.3 బిలియన్ డాలర్లుగా ఉన్న ఆదాయం వచ్చే ఐదేండ్లలో రెండింతలు పెరగనున్నదని ఇంటరాక్టివ్ ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ కౌన్సిల్, ఆన్‌లైన్ గేమింగ్ వింజో సంయుక్తంగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.అలాగే ప్రస్తుతం 14.4 కోట్లుగా ఉన్న గేమింగ్ ఆడేవారి సంఖ్య వచ్చే ఐదేండ్లలో 24 కోట్లకు చేరుకుంటారని అంచనావేస్తున్నది. ప్రస్తుతం భారత్‌లో 1,400 గేమింగ్ కంపెనీలు ఉండగా, 500 గేమింగ్ స్టూడియోలున్నాయి.

# ఎగిసిన స్టాక్ మార్కెట్లు దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ రివ్వున ఎగిశాయి

**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ రివ్వున ఎగిశాయి. బ్యాంకింగ్, వాహన, చమురు రంగ షేర్లకు లభించిన మద్దతుతోపాటు దేశ ఆర్థిక రంగం పరుగులు పెడుతున్నట్లు వచ్చిన గణాంకాలు మార్కెట్లకు మరింత కిక్కునిచ్చాయి. ఇంట్రాడేలో 700 పాయింట్ల వరకు లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ 73 వేల పైకి చేరుకున్నది. చివర్లో 526 పాయింట్లు లాభపడి 72,996.31 వద్ద ముగిసింది. 30 షేర్లలో 18 సూచీలు లాభపడగా, 12 నష్టాల్లో ముగిశాయి. మరో సూచీ నిఫ్టీ 118.95 పాయింట్లు అందుకొని 22,123.65 వద్ద స్థిరపడింది. ఎఫ్ఎంసీజీ, ఐటీ రంగ షేర్లు పడిపోయినప్పటికీ ఆటో, బ్యాంకింగ్, ఎనర్జీ రంగ షేర్లు మెరిసాయి.రిలయన్స్ 20 లక్షల కోట్లకు పైగారిలయన్స్ ఇండస్ట్రీస్ మళ్లీ రూ.20 లక్షల కోట్ల మార్కెట్ క్యాప్‌ను అధిగమించింది. ఇంట్రాడేలో 4 శాతం లాభపడిన కంపెనీ షేరు.. చివరకు 3.60 శాతం వృద్ధితో రూ.2,987.85 వద్ద ముగిసింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ మరో రూ.70,039 కోట్లు పెరిగి రూ.20,21,486.59 కోట్లకు చేరుకున్నది. ఇదిలా ఉంటే ఆటో దిగ్గజం మారుతి సుజుకీ రూ.4 లక్షల కోట్ల మార్కెట్ క్యాప్‌ను అధిగమించింది.



# ముసుగులతో బ్యాంకులోకి చొరబడిన వ్యక్తులు.. గాల్లోకి కాల్పులు జరిపి లక్షల్లో దోపిడీ



**జైపూర్:** ముసుగులు ధరించిన ఇద్దరు వ్యక్తులు బ్యాంకులోకి చొరబడ్డారు. వెంట తెచ్చిన తుపాకులతో గాల్లోకి కాల్పులు జరిపారు. కస్టమర్లు, బ్యాంకు సిబ్బందిని బెదిరించారు. పది లక్షలకుపైగా డబ్బును దోచుకున్నారు. రాజస్థాన్‌లోని బరన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ముఖానికి ముసుగు వేసుకుని బైకులపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు బద్‌గాన్ గ్రామంలోని యూకో బ్యాంకులోకి ప్రవేశించారు. తమ చేతుల్లోని తుపాకులతో గాల్లోకి కాల్పులు జరిపారు. కస్టమర్లను భయభ్రాంతులకు గురి చేశారు. బ్యాంకు సిబ్బందిని బెదిరించి రూ.10.75 లక్షలు దోచుకున్నారు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయారు.కాగా, ఈ సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఆ బ్యాంకుకు చేరుకున్నారు. నేలపై పడి ఉన్న ఖాళీ తూటాల షెల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ బ్యాంకులోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దొంగలను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

# నోరూరించే పింక్ పనీర్ టిక్కా

**న్యూఢిల్లీ :**పనీర్ టిక్కా అంటే పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ ఇష్టంగా తింటారు. ఈ టేస్టీ వెజిటేరియన్ డిష్ దేశ క్యూజిన్‌లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. పనీర్ టిక్కా టేస్టీగా ఉండటమే కాకుండా తయారు చేయడం కూడా చాలా సులభం కావడంతో మహిళలు ఏ సందర్భమైనా దీన్ని ఇట్టే చేసేస్తుంటారు.ఇక ఇటీవల చెఫ్ నటాషా గాంధీ పింక్ పనీర్ టిక్కాను ఇంట్లో ఎలా తయారుచేసుకోవచ్చో వివరిస్తూ సోషల్ మీడియాలో ఓ వీడియోను పోస్ట్ చేయగా ఇప్పుడా క్లిప్ నెట్టింట తెగ వైరలవుతోంది. ఈ పనీర్ టిక్కా రెసిపీ అందంగా కనిపించడమే కాదు ఎంతో రుచికరంగా, అద్భుతమైన స్టార్టర్ డిష్‌గా ఆకట్టుకుంటుందని ఈ వీడియోకు క్యాప్షన్ ఇచ్చారు.




# ఇంటర్ కాలేజీలకు సెలవులు.. ఎప్పట్నుంచంటే..?

**హైదరాబాద్ :** తెలంగాణలోని ఇంటర్ కాలేజీలకు ఇంటర్మీడియట్ బోర్డు సెలవులు ప్రకటించింది. ఈ నెల 30వ తేదీ నుంచి మే 31వ తేదీ దాకా సెలవులు కొనసాగనున్నాయి. మళ్లీ జూన్ 1వ తేదీన కాలేజీలు తెరుచుకోనున్నాయి.

ఈ సెలవులు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ ఇంటర్మీడియట్ కాలేజీలకు వర్తించనున్నాయి. ఇంటర్ బోర్డు ఆదేశాలను ఉల్లంఘించి కాలేజీలను నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఇంటర్ బోర్డు ఆదేశాలకు అనుగుణంగా అడ్మిషన్లు తీసుకోవాలని, ఆ తేదీలను ప్రకటించినప్పుడే ప్రవేశాల ప్రక్రియ చేపట్టాలని సూచించారు.

# ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి టయోటా కార్ల ధరలు పిరం.. రూ.6.86 లక్షల నుంచి షురూ..!



**న్యూఢిల్లీ :** జపాన్ కార్ల తయారీ సంస్థ టయోటా కిర్లోస్కర్ మోటార్ సెలెక్టెడ్ మోడల్ కార్ల ధరలు ఒక శాతం పెంచనున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి పెంచిన ధరలు అమల్లోకి వస్తాయని గురువారం తెలిపింది. ఇన్ పుట్ కాస్ట్, నిర్వహణ ఖర్చులు పెరగడంతో ధరలు పెంచక తప్పడం లేదని పేర్కొంది. ఈ ఏడాది టయోటా కిర్లోస్కర్ తన కార్ల ధరలు పెంచడం ఇది రెండోసారి. ఇంతకుముందు జనవరిలో తొలిసారి కార్ల ధరలు పెంచేసింది.హ్యాచ్ బ్యాక్ మోడల్ గ్లాంజా నుంచి ప్రీమియం ఎస్‌యూవీ ఫార్చ్యూనర్ కార్ల ధరలు రూ.6.86 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.51.44 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పెరుగుతాయని తెలిపింది.


పెరిగిన ధరలు హైలక్స్, ఇన్నోవా హైక్రాస్, ఇన్నోవా క్రిస్టా, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ వంటి ధరలు కూడా పెరుగు తాయి.ఇంతకుముందు మరో కార్ల తయారీ సంస్థ హోండా కార్స్ ఇండియా సైతం వచ్చేనెల నుంచి అన్ని కార్ల ధరలు పెరుగుతాయని ప్రకటించిన సంగతి తెలిసిందే. దక్షిణ కొరియా కార్ల తయారీ సంస్థ కియా ఇండియా సైతం వచ్చేనెల ఒకటో తేదీ నుంచి అన్ని మోడల్ కార్లపై మూడు శాతం ధరలు పెరుగుతాయని తెలిపింది. ఈ ఏడాదిలో కియా కార్ల ధరలు పెంచడం ఇదే తొలిసారి.

# లాభాల్లో మొదలైన స్టాక్ మార్కెట్లు.. 450 పాయింట్లకుపైగా పెరిగిన సెన్సెక్స్..



**న్యూఢిల్లీ :** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో మొదలయ్యాయి. ప్రపంచ మార్కెట్లలోని సాను కూల పవనాలతో సూచీలు సానుకూ లంగా ప్రారంభమయ్యాయి. బుధవారం సెన్సె క్స్ 72,996.31 పాయింట్ల వద్ద ముగి సింది. ఇవాళ 73,149.34 పాయింట్ల వద్ద లాభా లతో మొదలైంది. ప్రారంభంలోనే 167.16 పాయింట్లు పెరిగింది. ప్రస్తుతం 458.44 పాయింట్లు ఎగిసి 73,454.75 వద్ద ట్రేడవుతున్నది. నిఫ్టీ సైతం 164.30 పాయింట్లు పెరిగి 22,287.95 వద్ద కొనసాగుతున్నది. ఇప్పటి వరకుదాదాపు 1,599 షేర్లు పురోగమించగా.. 534 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో పవర్ గ్రిడ్ కార్ప్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, విప్రో, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ లాభాల్లో కొనసాగుతున్నాయి. ఇక అపోలో హాస్పిటల్స్, బజాజ్ ఆటో, టైటాన్ కంపెనీ, ఎంఅండ్ఎం, బ్రిటానియా ఇండస్ట్రీస్ నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

# డెబిట్ కార్డులపై దబిడి దిబిడే.. ఏప్రిల్ 1 నుంచి చార్జీలను పెంచనున్న ఎస్బీఐ




**ముంబై :** ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ).. వివిధ డెబిట్ కార్డుల వార్షిక మెయింటేనెన్స్ చార్జీలను పెంచింది. ఏప్రిల్ 1 నుంచి పెరిగిన చార్జీలు అమల్లోకి రానున్నాయి. ఆయా రకాల డెబిట్ కార్డులను ప్రస్తుతం తమ కస్టమర్లకు ఎస్బీఐ అందిస్తుండగా, వీటిపై చార్జీని మరో రూ.75 పెంచుతూ తాజాగా నిర్ణయం తీసుకున్నది. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అదనం. బ్యాంక్ వెబ్‌సైట్‌లోని వివరాల ప్రకారం క్లాసిక్, సిల్వర్, గ్లోబల్, కాంటాక్ట్‌లెస్, యువ, గోల్డ్, కాంబో, ప్లాటినమ్ తదితర డెబిట్ కార్డుల చార్జీలు వచ్చే నెల 1 నుంచి పెరుగబోతున్నాయి. కాగా, కొత్త కార్డుల జారీతోపాటు ఇప్పటికే ఉన్న డెబిట్ కార్డుల స్థానంలో మరో డెబిట్ కార్డు ఇచ్చేందుకున్న చార్జీలనూ బ్యాంక్ పెంచుతున్నది.కొత్త చార్జీలు ఇలా..క్లాసిక్, సిల్వర్, గ్లోబల్, కాంటాక్ట్‌లెస్ డెబి ట్ కార్డుల వార్షిక మెయింటేనెన్స్ చార్జీలు రూ.200కు పెరుగుతున్నాయి. దీనిపై జీఎస్టీ అదనం. ప్రస్తుతం ఈ కార్డులకుగాను ఏటా ఖాతాదారుల నుంచి బ్యాంక్ రూ.125, జీఎస్టీ వసూలు చేస్తున్నది.యువ, గోల్డ్, కాంబో డెబిట్ కార్డ్, మై కార్డ్ (ఇమేజ్ కార్డ్) చార్జీలూ పెరుగుతాయి. ప్రస్తుత చార్జీ రూ.175గా ఉన్నది. అయితే ఇకపై రూ.250గా ఉంటుంది. జీఎస్టీ అదనం.ప్లాటినమ్ డెబిట్ కార్డు వార్షిక మెయింటేనెన్స్ చార్జీ రూ.250 నుంచి రూ.325కు వెళ్లనున్నది. జీఎస్టీ అదనం.ప్రైడ్ ప్రీమియం బిజినెస్ డెబిట్ కార్డుల వంటి వాటిపై వార్షిక మెయెంటేనెన్స్ చార్జీ రూ.425గా ఉండబోతున్నది. దీనిపై జీఎస్టీ మరికొంత చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఇది రూ. 350, జీఎస్టీగా ఉన్నది.క్రెడిట్ కార్డులపై..కొన్ని క్రెడిట్ కార్డులతో చేసే అద్దె చెల్లింపులపై అక్రూవల్ రివార్డ్ పాయింట్లను తొలగిస్తున్నట్టు ఎస్బీఐ ఈ సందర్భంగా ప్రకటించింది. ఏప్రిల్ 1 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానున్నది. అలాగే ఆయా క్రెడిట్ కార్డులతో చేసే అద్దె చెల్లింపులపై ఇప్పటిదాకా ఉన్న అక్యుములేషన్ రివార్డ్ పాయింట్లనూ తీసేస్తున్నట్టు బ్యాంక్ తెలిపింది. ఏప్రిల్ 15 నుంచి ఈ నిర్ణయం వర్తిస్తుంది.

# టాటా-హెచ్‌పీసీఎల్ జట్టు.. దేశవ్యాప్తంగా 5 వేల చార్జింగ్ స్టేషన్లు




**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా 5 వేల పబ్లిక్ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి ముందు కొచ్చింది టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సంస్థ. ఇందుకోసం హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్)తో జట్టు కట్టింది. ఈ ఏడాది చివరి నాటికి హెచ్‌పీసీఎల్ పెట్రోల్ బంకులతోపాటు ఇతర స్థలాల్లోనే ఈవీ స్టేషన్లను ఏర్పాటు చేయబోతున్నారు. దేశీయ రోడ్లపై 1.2 లక్షల టాటా ఈవీలు దూసుకుపోతుండటంతో వీటికి చార్జింగ్ ఇబ్బందులు రాకుండా ఉండేందుకు హెచ్‌పీసీఎల్‌తో జట్టుకట్టినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఇరు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంతో హెచ్‌పీసీఎల్‌కి ఉన్న 21,500 పెట్రోల్ బంకుల్లో 5 వేల ఎలక్ట్రిక్ వాహన చార్జింగ్ స్టేషన్లను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకున్నది సంస్థ.

# ఏప్రిల్ 5న తొలి ద్రవ్యసమీక్ష.. ఎంపీసీ షెడ్యూల్‌ను ప్రకటించిన ఆర్బీఐ




**ముంబై :** వచ్చే కొత్త ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను ద్వైమాసిక మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశాల షెడ్యూల్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) బుధవారం ప్రకటించింది. తొలి ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష ఏప్రిల్ 3 నుంచి 5 వరకు జరుగనున్నది. రెండోది జూన్ 5న మొదలవుతుంది. 2024-25లో మొత్తం 6 ఎంపీసీ మీటింగ్స్ జరుగుతాయి. ఆగస్టు, అక్టోబర్, డిసెంబర్, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో మిగతా 4 సమావేశాలుంటాయి. ప్రతీ సమా వేశం 3 రోజులు జరుగుతుంది. చివరి రోజు మధ్యాహ్నంలోగా నిర్ణయం ఉంటుంది.

# పోకో సీ61పై ఆఫర్.. ఆ బ్యాంకు కార్డులపై ఇలా బెనిఫిట్స్..!



**న్యూఢిల్లీ :** ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ పోకో తన పోకో సీ61 ఫోన్‌పై ఆఫర్ ప్రకటించింది. తొలిరోజు బుక్ చేసుకున్న వారికి రూ.500 కన్జ్యూమర్ ఆఫర్ కూపన్ ప్రకటించింది. ఫ్లిప్ కార్ట్ ద్వారా పోకో సీ61 ఫోన్ విక్రయాలు జరుగుతాయి. పోకో సీ61 ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.6,999, 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.7,999లకు లభిస్తుంది. ఫస్ట్ డే సేల్ తర్వాత 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ రూ.7,499, 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.8,499లకు లభిస్తుంది. పోకో సీ61 ఫోన్ డైమండ్ డస్ట్ బ్లాక్, ఎథరియల్ బ్లూ, మైస్టికల్ గ్రీన్ కలర్స్ ఆప్షన్లలో లభిస్తుంది. డ్యుయల్ రేర్ కెమెరా సెటప్‌తో వస్తున్న పోకో సీ61 ఫోన్‌లో రేడియంట్ రింగ్ డిజైన్ ఉంటుంది. ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డుపై ఐదు శాతం క్యాష్ బ్యాక్ ఆఫర్ పొందొచ్చు. కొనుగోలుదారులు ఐసీఐసీఐ బ్యాంక్ డెబిట్ కార్డు ద్వారా నెలకు రూ.625 ఈఎంఐ ఆప్షన్‌తో సొంతం చేసుకోవచ్చు.ఆండ్రాయిడ్ 14 బేస్డ్ యూఐ ఔటాఫ్ బాక్స్ వర్షన్‌పై పని చేస్తున్న పోకో సీ61 ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 180 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్‌తో 6.71 అంగుళాల హెచ్డీం (1650ఐ720 పిక్సెల్స్) ఎల్సీడీ స్క్రీన్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ ప్రొటెక్షన్ కూడా ఉంటది. మీడియాటెక్ హెలియో జీ36 ఎస్వోసీ ప్రాసెసర్‌తో పని చేస్తుందీ ఫోన్.

పోకో సీ61 ఫోన్ 8-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరాతోపాటు అన్ స్పెసిఫైడ్ ఏఐ బ్యాక్డ్ సెకండరీ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 5-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. రేర్ కెమెరా యూనిట్ ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్ తో వస్తోంది. 10వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, బయో మెట్రిక్ అథంటికేషన్ కం సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటుంది. డ్యుయల్ సిమ్, 4జీ, వై-ఫై, బ్లూటూత్ 5.4, జీపీఎస్, యూఎస్బీ టైప్-సీ కనెక్టివిటీ కలిగి ఉంటది.

# ఉద్యోగులకు ఈ-కామర్స్ దిగ్గజం షాక్ : సీనియర్లకు మూల వేతన పెంపు నిలిపివేత




**న్యూఢిల్లీ :** ఈ ఏడాది పలువురు సీనియర్ ఉద్యోగులకు మూల వేతనంలో ఎలాంటి పెంపు చేపట్టరాదని ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ నిర్ణయం తీసుకుందని సమాచారం. గత ఏడాదిగా అమెజాన్ షేర్ ధరలు రికార్డుస్థాయిలో 75 శాతం పైగా పెరిగాయి. ఉద్యోగుల వేతనంలో వా టాల పాత్ర కీలక కావడంతో షేర్ ధరల పెరుగుదల అధిక ఎర్నింగ్స్‌కు దారితీసింది. షేర్ ధరల పెరుగుదలతో ఉద్యోగుల మొత్తం వేతనం భారీగా పెరిగింది. దీంతో సీనియర్ ఉద్యోగుల మూల వేతనాన్ని ఈ ఏడాది పెంచరాదని మేనేజర్లకు అమెజాన్ స్పష్టం చేసిందని సమాచారం.గత ఏడాది కాలంగా అమెజాన్ షేర్ ధర పెరగడంతో పలువురు ఉద్యోగుల మొత్తం వేతనం ముందుగా అనుకున్న దాని కంటే భారీగా పెరుగుతున్నదని అమెజాన్ ప్రతినిధి వివరించారు. దీంతో అమెజాన్ ప్రధానంగా స్టాక్ ఆప్షన్‌ల కంటే వేతనంపై ఆధారపడిన ఉద్యోగులకు మాత్రమే నగదు రూపంలో వేతన ప్రయోజనాలను అందించడంపై దృష్టి సారిస్తోంది.అంతేకాకుండా, ఈ ఏడాది జనవరిలో, అమెజాన్ రిటర్న్ టు ఆఫీస్ పాలసీని పాటించడంలో విఫలమైన ఉద్యోగులకు తక్కువ రేటింగ్‌లను కేటాయించమని మేనేజర్‌లను కోరినట్లు తెలిసింది.కార్యాలయ హాజరు ప్రమాణాలను పాటించడంలో విఫలమైన వారికి ప్రమోషన్‌లను నిరోధించేందుకు ఈ-కామర్స్ దిగ్గజం ఇలా వ్యవహరిస్తోందని చెబుతున్నారు. ఈ ఆరోపణలపై అమెజాన్ ప్రతినిధి స్పందించారు. ప్రమోషన్లకు సంబంధించి తాము ఎన్నో అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని చెబుతూ పదోన్నతులను ప్రకటించేముందు ఉద్యోగులు కంపెనీ మార్గదర్శకాలు, విధానాలను అనుసరించారనేది కూడా చెప్పారు.

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. 73వేలు దాటిన సెన్సెక్స్..!



**న్యూఢిల్లీ :** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు లాభాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో మొదలైన సూచీలు పొద్దంతా అదే జోరును కొనసాగించాయి. సెన్సెక్స్ మరోసారి 74వేల మార్క్‌ను తాకింది. ప్రపంచ మార్కెట్లలోని సానుకూల పవనాలు దేశీయ మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపించాయి. ముఖ్యంగా అమెరికా మార్కెట్లు బుధవారం లాభాల్లో ఆర్జించాయి. అలాగే ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ట్రేడవగా.. చైనా, హాంకాంగ్, ఆస్ట్రేలియా మార్కెట్లు భారీ లాభాల్లో ట్రేడయ్యాయి. ఈ క్రమంలో భారతీయ మార్కెట్లు సైతం రాణించాయి. దీనికి తోడు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్లతో సూచీలు పరుగులు తీశాయి. ఉదయం సెన్సెక్స్ కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 73,149.34 పాయింట్ల వద్ద లాభంతో మొదలైంది. ఆ తర్వాతే జోరును కొనసాగించింది.కనిష్ఠంగా 73,120.33 పాయింట్లను తాకిన సెన్సెక్స్.. చివరి సెషన్‌లో గరిష్ఠంగా 74,190.31 పాయింట్లకు పెరిగింది. చివరకు 639.16 పాయింట్లు పెరిగి.. 73,635.48 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 203.25 పాయింట్లు పెరిగి.. 22,326.90 వద్ద ముగిసింది. దాదాపు 1,912 షేర్లు పురోగమించగా, 1784 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో బజాజ్ ఫిన్‌సర్వ్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, హీరో మోటోకార్ప్, బజాజ్ ఫైనాన్స్, ఐషర్ మోటార్స్ అత్యధికంగా లాభపడ్డాయి. శ్రీరామ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్రిటానియా ఇండస్ట్రీస్ నష్టపోయాయి. అన్ని రంగాల సూచీలు ఆటో, హెల్త్‌కేర్, మెటల్, పవర్, క్యాపిటల్ గూడ్స్ ఒక శాతం చొప్పున లాభాల్లో ముగియగా.. ఆయిల్ అండ్ గ్యాస్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బ్యాంక్, రియల్టీ, ఎఫ్ఎంసీజీ 0.5 శాతం చొప్పున లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం, స్మాల్ పెరిగాయి.

# మార్చిలో భారీగా తగ్గనున్న పసిడి దిగుమతులు..! ధరల పెరుగుదలే కారణం..!



**న్యూఢిల్లీ :** ఫిబ్రవరితో పోలిస్తే మార్చిలో భారత దేశ బంగారం దిగుమతి 90శాతానికి తగ్గే అవకాశాలున్నాయి. కరోనా మహమ్మారి తర్వాత కనిష్ఠానికి చేరుతుందని.. అయితే, భారీగా ధరలు పెరుగుదల డిమాండ్‌ను భారీగా దెబ్బతీసిందని ఓ ప్రభుత్వ అధికారి తెలిపారు. దాంతో బ్యాంకులు బంగారం కొనుగోళ్లను తగ్గించడంతో దిగుమతుల్లో భారీగా తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఫిబ్రవరిలో భారత్ 110 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకుందని.. మార్చిలో 10-11 టన్నులకు పరిమితమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలో బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ రెండోస్థానంలో ఉన్నది. మార్చి నెల ప్రారంభంలో పసిడి ధర రికార్డు స్థాయికి చేరింది. దిగుమతుల తగ్గుదల భారత్ వాణిజ్య లోటును తగ్గించడానికి సహాయపడుతుందని, అలాగే రూపీకి సైతం మద్దతు లభించే అవకాశాలున్నాయని అధికారి చెప్పారు. రికార్డు స్థాయిలో అధిక ధరలకు దిగుమతి చేసుకుని డిమాండ్ పెరిగే వరకు వేచిచూడాల్సిన అవసరం లేకపోవడంతో నగల వ్యాపారులు 35 డాలర్ల కంటే ఎక్కువ డిస్కౌంట్లతో కూడా బంగారాన్ని కొనుగోలు చేయడం లేదు. అధిక ధరల కారణంగా వినియోగదారులు పాత బంగారు ఆభరణాల స్థానంలో కొత్త వాటితో భర్తీ చేస్తున్న నేపథ్యంలో నగల వ్యాపారులు బ్యాంకుల నుంచి బంగారం కొనడం మానేశారు. గ్లోబల్ మార్కెట్‌లో బంగారం పెరిగింది. క్రమంలో బుధవారం బులియన్ మార్కెట్‌లో బంగారం రూ.150 పెరిగి తులానికి రూ.67వేలకు చేరింది. వెండి కిలోకు రూ.250 తగ్గి రూ.77,250కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 2,180 డాలర్ల వద్ద ఉన్నది.

## సెయింట్ మేరీస్ సెంట్రల్ స్కూల్లో పట్టాలు అందుకున్న చిన్నారులు: ఏళ్లు వరప్రసాద్ రెడ్డి




**శామీర్ పేట**
మండలంలోని తుర్కపల్లి సెయింట్ మేరీస్ సెంట్రల్ స్కూల్ ప్రీ ప్రైమరీ విభాగంలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు, యూకేజీ నుండి ఫస్ట్ క్లాస్ కి వెళుతున్న తరుణంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లితండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నారులు నృత్యలతో స్కూల్లో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా పాల్గొన్న స్కూల్ కరస్పాండెంట్ ఏళ్లు వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయి అన్నారు, తదనంతరం వారి చేతులు మీదగా గ్రాడ్యుయేషన్ పట్టాలను చిన్నారులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ గ్రేస్, గౌసియా పాఠశాల అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ గౌడ్ నీ కలిసిన ఇందిరానగర్ బస్తి వాసులు



**శేరిలింగంపల్లి** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధి ఇంద్రనగర్ బస్తీలో రోడ్డు కు సంబంధించి నిర్మించిన ప్రహరీ గోడ సమస్య పట్ల శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ను కలిసి సమస్య ను విన్నవించిన బస్తీ వాసులు. సమస్య పట్ల స్పందించి వెంటనే దానికి సంబంధిత అధికారులతో మాట్లాడిన జగదీశ్వర్ గౌడ్ ప్రహరీ గోడను నిర్మాణం జరగకుండా చూడాలని కోరారు.

## మేడ్చల్ అడ్వోకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చీదు హన్మంత రెడ్డి



**మేడ్చల్ :**
గురువారం 2024-25 సంవత్సరానికి సంబంధించి మేడ్చల్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదువులకు ఎన్నికలు జరుగగా, మిగితా పదవులు ఏకగ్రీవంగా జరిగాయి. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి హన్మంత రెడ్డి, ఉప్పల్ అనిల్ కుమార్, ప్రభాకర్ రెడ్డి పోటీ పడ్డారు. మొత్తం 210 ఓట్లు ఉండగా 196 పోలయ్యాయి. అందులో హన్మంత్ రెడ్డికి 99 ఓట్లు, 91 ఉప్పల అనిల్కుమార్ వచ్చాయి. ప్రభాకర్‌రెడ్డికి కేవలం 6 ఓట్లు మాత్రమే వచ్చాయి. తన సమీప అభ్యర్థి అనిల్కుమార్పై హన్మంత రెడ్డి 8 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాగా ప్రధాన కార్యదర్శి పదవికి లింగారెడ్డి, పవన్ కుమార్ పోటీ పడ్డారు. లింగారెడ్డికి 117 ఓట్లు రాగా పవన్ కుమార్కు 79 ఓట్లు వచ్చాయి. 38 ఓట్ల మెజార్టీతో పవన్ కుమార్ గెలుపొందారు. ఎన్నికల అధికారులుగా రామకృష్ణ, ధనుంజయ్ వ్యవహరించారు.

## ఈటల సమక్షంలో భాజపా లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు





**మేడ్చల్**
గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ భాజపా అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు పిడుగుల నాగరాజు, సురేష్, ఆంజనేయులు, మల్లేష్, మహేష్, యాదగిరి, రమేష్,గణేష్, బాలక్రిష్ణ, సంతోష్,రాంబాబు లు మల్కాజిగిరి పార్లమెంట్ భాజపా ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో భాజపాలో చేరారు.
ఈ సందర్భంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్, సకరబోయిన రజిత వెంకటేష్ లను ఈటల రాజేందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, కౌన్సిలర్ సరస్వతి మోహన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కృష్ణా గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్ భాజపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం పనిచేయనున్న బ్యాంకులు

బ్యాంకులు ఈ నెల ఆఖర్లో ఆదివారం కూడా పనిచేయనున్నాయి. మార్చి 31 సండే కూడా యథావిధిగా కార్యకలాపాలు నిర్వహించనున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ మేరకు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఏజెన్సీ బ్యాంకులు అన్నీ తెరిచే ఉంచాలని స్పష్టం చేసింది. ఆ బ్యాంకుల లిస్ట్ మొత్తం చూద్దాం. కారణమేంటో తెలుసా? 2023- 24 ఆర్థిక సంవత్సరం ముగుస్తోంది. ఇంకొన్ని రోజులే ఉంది. ఆర్థిక సంబంధిత పనులన్నీ చేసుకునేందుకు మార్చి 31 ఆఖరి తేదీ. అయితే ఆర్థిక సంవత్సరం ముగింపు రోజైన మార్చి 31 ఆదివారం వస్తుండటంతో.. భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ప్రభుత్వ లావాదేవీలు నిర్వహించే బ్యాంకుల శాఖలు యథావిధిగా పనిచేయాలని సూచించింది ఆర్‌బీఐ. సాధారణంగా ఎప్పుడైనా మార్చి 31న ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత.. ఏప్రిల్ 1న బ్యాంకులకు సెలవుగా పరిగణిస్తుంటాయి. ఫైనాన్షియల్ ఇయర్ ముగింపు సందర్భంగా.. ప్రభుత్వ లావాదేవీల్ని, ఖాతాల్లోకి నగదు చెల్లింపులు, జమలను యథావిధిగానే కొనసాగించాలని.. 2023-24 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగానే లావాదేవీలు జరపాలని సూచించింది. %=దీ×% ఆదేశాలతో తెలుగు రాష్ట్రాల్లోని.. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులన్నీ యథావిధిగా పనిచేస్తాయి... ప్రభుత్వ బ్యాంకులతో పాటుగా ఆర్బీఐ పరిధిలో ట్రాన్సాక్షన్స్ నిర్వహించే షెడ్యూల్డ్ బ్యాంకులు తమ శాఖల పనివేళల్లో లావాదేవీల్ని యథాతథంగా కొనసాగించాలని సూచించింది. ఇప్పటికే బ్యాంకింగ్




కార్యకలాపాల నిర్వహణ కోసం మార్చి 31న ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించి అన్ని శాఖల్ని తెరిచి ఉంచాలని ఏజెన్సీ బ్యాంకులకు స్పష్టం చేసింది ఆర్బీఐ.
సాధారణంగా ప్రతి నెలా రెండో, నాలుగో శనివారాలు, ఆదివారాలు బ్యాంకులకు సెలవు ఉంటుంది. 2023-24 ఆర్థిక సంవత్సరం ట్రాన్సాక్షన్స్ అన్నీ సక్రమంగా నమోదయ్యేలా చూసేందుకు మార్చి 31న ప్రభుత్వ రశీదులు, చెల్లింపుల్ని నిర్వహించే అన్ని బ్యాంక్ బ్రాంచులు లావాదేవీల కోసం తెరిచి ఉంచాలని భారత ప్రభుత్వం కోరినట్లు తెలిపింది రిజర్వ్ బ్యాంక్.

రిజర్వ్ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం.. మొత్తం 33 ఏజెన్సీ బ్యాంకులు ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంకు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, పంజాబ్ అండ్ సింద్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూకో బ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి షెడ్యూల్డ్ పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు ఉన్నాయి... మరోవైపు ఇదే ఏజెన్సీ బ్యాంకుల లిస్టులో యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, డీసీబీ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఐడీబీఐ, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, జమ్మూ అండ్ కశ్మీర్ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఆర్బీఎల్ బ్యాంక్, సౌత్ ఇండియన్ బ్యాంక్, యెస్ బ్యాంక్, ధనలక్ష్మీ బ్యాంక్, బంధన్ బ్యాంకు, సీఎస్‌బీ బ్యాంక్, తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ సహా ఫారెన్ బ్యాంకు డీబీఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ కూడా యథావిధిగా మార్చి 31న పనిచేస్తుంది...

## అనుమతి వున్న తుపాకులను పోలీస్ స్టేషన్ లో అప్పగించండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ కిషోర్ ఝా



**వరంగల్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వ అనుమతులు వున్న తుపాకులను స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశించారు.
పార్లమెంట్ ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో ఎన్నికల వేళ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు తీసుకునే ముందస్తు చర్యల్లో భాగంగా ఆయుధాల చట్టాన్ని అనుసరించి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వ అనుమతులు వున్న తుపాకులను కలిగి వున్న వ్యక్తులు, ప్రవైట్ సంస్థలు తమ వద్ద వున్న తుపాకులను స్థానిక పోలీస్ స్టేషన్ అప్పగించాల్సి వుంటుందని. ఈ ఉత్తర్వులు ఉల్లాంఘిస్తే వారిపై చట్టపరమైన తీసుకోబడుతాయని.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 201 అనుమతి వున్న తుపాకులు వున్నాయని, ఇందులో హనుమకొండజిల్లా లో 131, వరంగల్ జిల్లాలో 52, జనగామ జిల్లా లో 18 అనుమతులు వున్న తుపాకులు ఉన్నాయని. పోలీస్ స్టేషన్లో అందజేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి అందజేయబడుతుంది. అలాగే జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది, గార్డు డ్యూటీలో ఉన్నవారికి మినహాయింపు ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు

## పట్నం సునీత మహేందర్ రెడ్డిని కలిసిన రజక సంఘాల నాయకులు



**మేడ్చల్ :** మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని రజక సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పంజాగారి ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలోని ఏడు నియోజకవర్గలోని రజకులంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా పనిచేయుటకు సిద్ధంగా ఉన్నామని సునీత మహేందర్ రెడ్డికి మద్దతు తెలిపినట్లు తెలియజేశారు.ప్రతి నియోజకవర్గం నుండి రాష్ట్ర రజక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఇంచార్జిలను నియమించి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేస్తామని వెల్లడించారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకై ప్రచారం చేయుటకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.కార్యక్రమంలో రజక సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పంజాగారి ఆంజనేయులు,రాష్ట్ర రజక సంఘాల జేఏసీ చైర్మన్ రవితేజ,మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జి రవి,నాయకులు సింగరేణి పోచయ్య, మునికొండ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం శ్రీ సీతారాముల తలంబ్రాల వడ్లు గత 15 రోజులుగా గోటితో ఒలవడం



**భద్రాచలం :** దేమకేతేపల్లి ,శ్రీ భక్తా ఆంజనేయ స్వామి భజన భక్తాదులు ,, తరుపున, ఆలయ అర్చకులు డి. లక్ష్మి నారాయణ రావు, మరియు శ్రీ వారి గరుడ సేవా సమితి హిందూపురం తరపున, డి.వెంకటేశ్ వీరి ఆధ్వర్యంలో 6.కేజీల180 గ్రాముల బియ్యం ను భద్రాచలం కు పంపించడం జరిగింది మాకు ఇలాంటి మంచి అవకాశం కల్పించిన భద్రాచలం ఆలయ సిబ్బంది కి వీరు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఇలాంటి దైవకార్యం లో పాల్గొనడం మా అదృష్టం గా బావిస్తున్నాము.శ్రీ సీతారామచంద్రుల ఆశీస్సులు మన అందరి పై ఉండాలని భక్తి తో కోరుకుంటున్నాముఇట్లు శ్రీ భక్తాంజనేయ భజన బృందం.. దేమకేతేపల్లి,, చిలమత్తూరు మండలం,, శ్రీ సత్య సాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ పిన్ కోడ్ నం 515331

## వరంగల్ పోచమ్మ మైదాన్ జకోటియ షాపింగ్ కాంప్లెక్స్ లో అగ్నిప్రమాదం...





**వరంగల్ జిల్లా :** వరంగల్ పోచమ్మ మైదాన్ జకోటియ షాపింగ్ కాంప్లెక్స్ లో అగ్నిప్రమాదం...
షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం..మూడో ఫ్లోర్ లో ఎగసి పడుతున్న మంటలు..
రెండు ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది..

## బాసగూడెం లో ఎన్ కౌంటర్ ఇద్దరు మహిళా మావోయిస్టులతో సహా ఆరుగురు మృతి

### పోలీసులకు లొంగిపోయిన దళ సభ్యుడు

**బీజాపూర్ జిల్లా:** చర్ల సరిహద్దు రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌లో బీజాపూర్ జిల్లా బాసగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని చీపురు బట్టి సమీప తాలి పేరు నది ఒడ్డున బుధవారం మావోయిస్టులకు పోలీసులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులతో సహా ఆరుగురు మృతి చెందినట్టు బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు.మృతులను.. మిలీషియా సెక్రటరీ కమాండర్ మూక, ఏసీఎం నగేష్, అతని భార్య సోనీ, ఏసీఎం మిలీషియా సీఫ్ వికాస్, ఏసీఎం గనజి, సుక్కగా పోలీసులు గుర్తించారు.హెూలీ పండుగ రోజు ముగ్గురు గ్రామీణు లను మావోయిస్టులు హత్య చేసిన సంఘటన ఆచూకీ కోసం కోబ్రా 210, 205, సీఆర్పీఎఫ్ 229 బెటాలి యన్, డీఆర్జీ బలగాలు బాసగూడ అడవులను జల్లెడ పట్టాయి.ఈ క్రమంలో చీపురు బట్టి సమీప అడవిలో మావోయి స్టులు తారసపడి విచక్ష ణారహితంగా భద్రతా బలగాలపై కాల్పులు జరిపారని, ఆత్మ రక్షణ కోసం బలగాలు సైతం ఎదురుకాల్పులు జరపడంతో ఆరుగురు మావోయిస్టులు చనిపో యారని తెలిపారు.పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ప్లాటూన్ నెంబర్ 10 కమిటీ కమాండర్ రమేష్, అతని భార్య సోనీ మృతుల్లో ఉన్నారని ఎస్పీ ధ్రువీకరించారు. రెండు మూడు గంటల పాటు ఏకధాటిగా జరిగిన ఎన్‌కౌంటర్ లో ఒక దళ సభ్యుడు లొంగిపోగా అనంతరం ఘటనా స్థలంలో మృతదేహాలతో పాటు తుపాకులు, మందు గుండు సామగ్రి,




మావోయిస్టుల విప్లవ సాహిత్యం భారీగా లభించిందని ఎస్పీ తెలిపారు.

# స్కాలర్‌షిప్ కోసం క్రికెటర్‌నయ్యా.. సైకాలజీ చదివేశా

ఐపీఎల్ 17వ సీజన్‌లో యువ పేసర్లు అదరగొడుతున్నారు. అరంగేట్రంలోనే తమ సత్తా చూపిస్తున్నారు. వీళ్లలో దక్షిణాఫ్రికా యువ పేసన్ నంద్రె బర్గర్ ఒకడు. ఈ యంగ్ స్పీడ్‌స్టర్ రాజస్థాన్ రాయల్స్ ఆడుతున్నాడు. ట్రెంట్ బౌల్ట్‌తో బంతి పంచుకున్న బర్గర్ పవర్ ప్లేలో తొలి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ నిప్పులు చెరిగాడు. అయితే.. తాను అనుకోకుండా క్రికెటర్ అయ్యానని బర్గర్ చెప్పాడు. పై చదువులకు స్కాలర్‌షిప్ వస్తుందని క్రికెట్‌ను ఎంచుకున్నా అని వెల్లడించాడు.'క్రికెట్ ఆడేవాళ్లకు స్కాలర్‌షిప్ ఇస్తామని విట్స్(విట్స్‌వాటర్స్‌రాండ్) యూనివర్సిటీ ప్రకటించింది. వాళ్ల ఐడియా నాకెంతో నచ్చింది. అయితే.. నేను మాత్రం ఎన్నడూ క్రికెటర్ అవ్వాలనుకోలేదు. కానీ స్కాలర్‌షిప్ వస్తే ఉచితంగా చదువుకోవచ్చు. అందుకని నేను ఆ చాన్స్ మిస్ చేసకోవద్దనే ఆలోచనతో బంతి అందుకున్నా. నా చదువుకు క్రికెట్ ఎంతో తోడ్పడింది' అని బర్గర్ తెలిపాడు.క్రికెట్ ట్రయల్స్‌లో ఇరగదీసిన బర్గర్ 2014లో విట్స్ యూనివర్సిటీ సీటు సంపాదించాడు. అక్కడ అతడు సైకాలజీ మేజర్ కోర్సులో చేరాడు.అప్పటి నుంచి బర్గర్ క్రికెట్‌ను వదల్లేదు. భారత పర్యటనతో టెస్టుల్లో అరంగేట్రం చేసిన ఈ స్పీడ్‌స్టర్ పొదుపైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. రెండు టెస్టుల్లో 11 వికెట్లు పడగొట్టి అదరహో అనిపించాడు.

ప్రస్తుతం బర్గర్ మూడు ఫార్మాట్లలో రాణిస్తున్నాడు. అంతేకాదు అతడిని మరింత ప్రోత్సహించేందుకు దక్షిణాఫ్రికా క్రికెట్ ఈమధ్యే సెంట్రల్ కాంట్రాక్ట్ కూడా ఇచ్చింది. సఫారీ భవిష్యత్ స్టార్‌గా ఎదురుగుతన్న బర్గర్ ఈ ఏడాది టీ20 వరల్డ్ కప్‌లో కీలకం కానున్నాడు.



ఐపీఎల్ 17వ సీజన్ మినీ వేలంలో రాజస్థాన్ జట్టు బర్గర్‌ను రూ.50 లక్షలకు కొన్నది.

# విహారికి షోకాజ్ నోటీస్..

## కెప్టెన్సీ కోల్పోయాక ఇదే ఫస్ట్

క్రికెటర్ హనుమా విహారి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. క్రికెస్ అసోసియేషన్ తాజాగా విహారికి షోకాజ్ నోటీస్ పంపింది. అర్థాంతరంగా కెప్టెన్సీ నుంచి వైదొలగడంతో పాటు భవిష్యత్‌లో ఆంధ్రాకు ఆడనని చెప్పడానికి కారణం ఏంటో చెప్పాలని ఆదేశించింది. ఈ విషయాన్ని మరింత పెద్దది చేయకూడదని ఏసీఏ భావిస్తోందని ఏసీఏ అధికారి ఒకరు తెలిపారు.'గత నెలలో విహారి ఎందుకు అలాంటి కామెంట్స్ చేశాడో తెలుసుకోవాలి అనుకుంటున్నాం. ఇప్పటివరకూ అతడు మమ్మల్ని కాంటాక్ట్ కాలేదు. అతడు ఏమైనా చెప్పదలచుకునేందుకు ఇదొక మంచి అవకాశం. ఆంధ్రా క్రికెట్‌కు విహారి చేసిన సేవను మేము గుర్తిస్తున్నాం. అతడు దేశవాళీలో పలు స్థానాల్లో ఆడాడు' అని సదరు అధికారి చెప్పాడు.ఆస్ట్రేలియాలో 2021-22లో భారత జట్టు టెస్టు సిరీస్ నెగ్గడంలో విహారి కీలక పాత్ర పోషించాడు. అయితే.. గాయం కారణంగా ఆ తర్వాత జట్టుకు దూరమయ్యాడు. అయితే.. దేశవాళీలో ఆంధ్రా క్రికెట్ జట్టు తరఫున సంచలన ప్రదర్శన చేశాడు. కానీ, అనూహ్య పరిస్థితుల్లో కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. అంతేకాదు భవిష్యత్‌లో ఆంధ్రా జట్టుకు ఆడనని వెల్లడించాడు. 'ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నన్ను ఎంతో వేధనకు గురి చేసింది. నా ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసింది. ఓ రాజకీయ నాయకుడి కుమారుడి కోసం నన్ను బలి చేశారు' అని విహారి తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చాడు. దాంతో, ఆంధ్రా క్రికెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే.రంజీ ట్రోఫీ 2023-24 క్వార్టర్ ఫైనల్లో ఆంధ్రా జట్టు ఓడిపోయింది. మధ్యప్రదేశ్ చేతిలో 4 పరగుల తేడాతో పరాజయం పాలైంది. ఈమ్యాచ్ అనంతరం విహారి తాను ఆంధ్రా జట్టును వీడుతున్నట్టు పోస్ట్ పెట్టాడు. రాజకీయ బలమున్న



పృథ్వీ రాజ్‌కు వత్తాసు పలికి తనను కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలని ఒత్తిడి తెచ్చారని ఆదేదనకు గురయ్యాడు. విహారి ఆంధ్రా తరఫున 37 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. అంతకంటే ముందు అతడు హైదరాబాద్‌కు ఒక సీజన్ మొత్తం ప్రాతినిధ్యం వహించాడు.

# ఐపీఎల్ చరిత్రలో ఎస్ఆర్‌హెచ్ నయా రికార్డు..

## 11 ఏండ్ల ఆర్‌సీబీ రికార్డు బద్దలు

క్లాసెన్, అభిషేక్, హెడ్ వీరవిహారం పోరాడి ఓడిన ముంబ ఐపీఎల్‌లో నయా సంచలనం! ఇన్నాళ్లు తమ పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థులను గడగడలాడించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)..బ్యాటింగ్‌లో దుమ్మురేపింది. ఉప్పల్ స్టేడియంలో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్‌ను ఊచకోత కోస్తూ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగుల రికార్డును అందుకుంది. 11 ఏండ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న ఆర్‌సీబీ రికార్డును బద్దలు కొడుతూ అరుదైన ఘనత సొంతం చేసుకుంది. క్లాసెన్, అభిషేక్‌శర్మ, ట్రావిస్ హెడ్ అర్ధసెంచరీల వీరవిహారంతో ముంబై బౌలర్లను చెడుగుడు ఆడుకున్నారు. ఫోర్లు, సిక్సర్లతో ఉప్పల్‌లో పరుగుల సునామీ సృష్టించడంతో ఫ్యాన్స్ పండుగ చేసుకున్నారు. భారీ లక్ష్యఛేదనలో తిలక్‌వర్మ, డేవిడ్ పోరాడినా.. ముంబై విజయానందుకో లేకపోయింది.వేసవి వేళ ఉప్పల్ స్టేడియం పరుగుల జడివానలో తడిసి ముద్దయింది. బుధవారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ విజయాన్నందుకుంది. క్లాసెన్, అభిషేక్‌శర్మ, ట్రావిస్ హెడ్ అర్ధసెంచరీల వీరవిహారంతో హైదరాబాద్.. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక (277-3) పరుగుల రికార్డును సొంతం చేసుకుంది. 11 ఏండ్ల ఆర్‌సీబీ (263-5) రికార్డును బద్దలు కొడుతూ హైదరాబాద్ నయా రికార్డు సృష్టించింది. లక్ష్యఛేదనలో ముంబై చతికిల బడింది. హైదరాబాద్, ఆట ప్రతినిధి: ఐపీఎల్‌లో మరో చిరస్మరణీయ పోరు అభిమానులను కట్టిపడేసింది. బుధవారం ఉప్పల్ స్టేడియంలో సాగిన పరుగుల విధ్వంసకాండలో హైదరాబాద్ 31 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత క్లాసెన్(34 బంతుల్లో 80 నాటౌట్, 4ఫోర్లు, 7సిక్స్‌లు), అభిషేక్‌శర్మ(23 బంతుల్లో 63, 3ఫోర్లు, 7 సిక్స్‌లు), ట్రావిస్ హెడ్(24 బంతుల్లో 63, 9ఫోర్లు, 3సిక్స్‌లు) అర్ధసెంచరీలతో హైదరాబాద్ 20 ఓవర్లలో 277-3 రికార్డు స్కోరు నమోదు చేసింది. 17 ఏండ్ల ఐపీఎల్ చరిత్రలో ఇదే అత్యధిక స్కోరు. హార్దిక్, కోట్జె, చావ్లా ఒక్కో వికెట్ తీశారు. భారీ లక్ష్యఛేదనలో ముంబై 20 ఓవర్లలో 246-5 స్కోరు చేసింది. తిలక్‌వర్మ(34 బంతుల్లో 64, 2ఫోర్లు, 6సిక్స్‌లు), టిమ్



డేవిడ్(22 బంతుల్లో 42, 2ఫోర్లు, 3సిక్స్‌లు) రాణించారు. ఉనద్కత్(2-47), కమిన్స్(2-35) రెండేసి వికెట్లు తీశారు. అభిషేక్‌శర్మకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.'హెడ్' దిమ్మతిరిగేలా..తొలుత టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా..బౌలింగ్ ఎంచుకున్నాడు. తాను చేసింది తప్పు అని తెలుసుకునేందుకు పాండ్యాకు పెద్ద సమయం పట్టలేదు. ఈ సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ తరఫున తొలి మ్యాచ్ బరిలోకి దిగిన హార్డ్ హిట్టర్ ట్రావిస్ హెడ్..ముంబై పాలిట విలన్‌లా మారాడు. ఎదుర్కొన్న మొదటి బంతినే ఫోర్‌గా మలిచిన హెడ్..తన దూకుడు ఏంటో చేతల్లో చూపెట్టాడు. హార్దిక్ పాండ్యా వేసిన రెండో ఓవర్ మొదటి బంతికి ఐదు పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద హెడ్ ఇచ్చిన క్యాచ్‌ను టిమ్ డేవిడ్ జారవిడిచాడు. దీంతో లైఫ్ దక్కించుకున్న హెడ్ మళ్లీ తిరిగి చూసుకోలేదు. దక్షిణాఫ్రికా యువ బౌలర్ క్వెనా ఎంఫకా మూడో ఓవర్ నుంచి హెడ్ విధ్వంసక రచనకు తెరతీశాడు. వరుస బంతుల్లో రెండు భారీ సిక్స్‌లు, రెండు ఫోర్లతో పరుగుల సునామీకి గేట్లు ఎత్తాడు. ఈ పరుగుల హోరుకు బుమ్రా ఒకింత బ్రేక్‌లు వేసినా లాభం లేకపోయింది. మరో ఓపెనర్ మయాంక్ అగర్వాల్ (11) నిరాశపరిచినా.. హెడ్ బ్యాటు ఝులి పించడం ఆపలేదు. హార్దిక్ ఐదో ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో ఈ హార్డ్ హిట్టర్ చెలరేగడంతో స్టేడియం మొత్తం హోరెత్తిపోయింది. తన బ్యాటింగ్ జోరును టాప్‌గేర్‌కు మార్చిన హెడ్..గెరాల్డ్ కొట్జెను రెండు ఫోర్లు, భారీ సిక్స్‌తో అరుసుకున్నాడు. ఈ క్రమంలో 18 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. 14అభిషేక్..ఆకాశమే హద్దుగా..ఓ ఎండ్‌లో హెడ్ వీరవిహారం చేస్తే..మరో ఎండ్‌లో యువ బ్యాటర్ అభిషేక్‌శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అగ్నికి ఆజ్యం పోసినట్లు ముంబై బౌలర్లను చీల్చిచెండాడాడు.


# దంచికొట్టిన సన్‌రైజర్స్.. చిందేసిన కావ్య మారన్.. వీడియో



**హైదరాబాద్:** ఉప్పల్ స్టేడియంలో బుధవారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్ జట్టు ఊర్రూతలూగించిన విషయం తెలిసిందే. హైదరాబాదీ బ్యాటర్లు పరుగుల సునామీ సృష్టించారు. నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 277 పరుగుల స్కోర్ చేశారు. అయితే స్టాండ్స్‌లో మ్యాచ్‌ను వీక్షించిన ఆ జట్టు ఓనర్ కావ్య మారన్ . రన్ ఫీస్ట్‌ను ఫుల్ ఎంజాయ్ చేసింది. సన్‌రైజర్స్ బ్యాటర్లు భారీ షాట్లు కొడుతుంటే.. కావ్య మారన్ స్టాండ్స్‌లో గంతులేస్తూ ఆ మజాను ఫీలైంది.ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్.. వీరవిహారం చేస్తుంటే.. ఆ సూపర్ మూమెంట్స్‌కు కావ్య తెగ థ్రిల్లైంది. తనకు నచ్చిన స్టయిల్‌లో స్టెప్పులేస్తూ.. ఆ హిట్టింగ్ టైమ్‌ను కంప్లీట్‌గా ఎంజాయ్ చేసింది. సన్‌రైజర్స్‌కు చెందిన ముగ్గురు బ్యాటర్లు శరవేగంగా హాఫ్ సెంచరీలు నమోదు చేశారు. ఫస్ట్ ఐపీఎల్ ఆడుతున్న ట్రావిస్ హెడ్.. కేవలం 24 బంతుల్లో 62 రన్స్ చేశాడు. ఇక అభిషేక్ శర్మ కూడా 23 బంతుల్లో 63 రన్స్ చేశాడు. క్లాసెన్ 80, మార్‌క్రమ్ 42 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచారు. దీంతో ఐపీఎల్ హిస్టరీలోనే అత్యధిక స్కోర్ చేసిన జట్టు ఘనత సన్‌రైజర్స్ దక్కించుకున్నది.బ్యాటర్లను తన డ్యాన్స్‌తో చీర్ చేస్తున్న కావ్య మారన్‌పై.. నెటిజన్లు ప్రశంసలు కురిపించారు. ఈ క్షణం ప్రపంచంలో అత్యంత సంతోషకరమైన వ్యక్తి కావ్య మారన్ అంటూ ట్విట్టర్‌లో కామెంట్లు చేశారు.

# ఫీల్డింగ్ సెట్ చేసిన రోహిత్ శర్మ..

## బౌండరీ లైన్‌కు పరుగెత్తిన పాండ్యా



**హైదరాబాద్:** సన్‌రైజర్స్ బ్యాటర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, హెన్రీ క్లాసెన్.. తమ పవర్ హిట్టింగ్‌తో ముంబై బౌలర్లను ఆటాడు కున్నారు. బుధవారం ఉప్పల్‌లో జరిగిన మ్యాచ్‌లో.. సన్‌రైజర్స్ బ్యాటర్లు కొట్టే షాట్లకు.. ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా మైండ్ బ్లాకైంది. ఏకధాటిగా ఫోర్లు, సిక్సర్లు బాదుతున్న సన్‌రైజర్స్ స్ట్రోక్ ప్లేతో పాండ్యా హైరానాకు గురయ్యాడు. ఫీల్డింగ్ ఎలా సెట్ చేయాలో అతనికి అర్థం కాలేదు. ట్రావిస్, అభిషేన్, క్లాసెన్ ఊచకోత కోస్తుంటే, ముంబై సారథి పాండ్యా ఆ బ్యాటర్లను నియంత్రించలేకపోయారు. తికమకకు గురవుతున్న సమయంలో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ రంగంలోకి దిగాడు.హైదరాబాద్ బ్యాటర్లను కట్టడి చేసేందుకు రోహిత్ శర్మ ఫీల్డింగ్ సెట్ చేశాడు. రోహిత్ ఏదో చెప్పడంతో.. పాండ్యా బౌండరీ లైన్‌కు పరుగెత్తాడు. ఈ ఘటనకు చెందిన వీడియో ఒకటి ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యింది. రోహిత్ ఈ మ్యాచ్‌లో ఇన్వాల్వ్ అవుతున్నారని కామెంటేటర్లు కూడా తమ వాయిస్ అందించారు. ఫస్ట్ మ్యాచ్‌లో రోహిత్‌ను బౌండరీలైన్‌కు వెళ్లాలంటూ సంకేతం ఇచ్చిన పాండ్యా.. రెండో మ్యాచ్‌లో ఆ హీట్ తానే ఎదుర్కోవాల్సి వచ్చింది.ఉప్పల్‌లో ఊగిపోయిన హైదరాబాద్ జట్టు ఫస్ట్ బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 277 రన్స్ చేసింది. ఐపీఎల్ హిస్టరీలోనే ఇది అత్యధిక స్కోరు. ఇక ఛేజింగ్‌లో ముంబై జట్టు 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 246 రన్స్ చేసింది.

# సన్‌రైజర్స్ సూపర్ షో.. హార్దిక్ పాండ్యాపై ట్రోలింగ్




**హైదరాబాద్:** ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు ఈసారి ఏడాది వరుసగా రెండో ఓట మి ఎదురైంది. సన్‌రైజర్స్‌తో బుధవారం జరి గిన మ్యాచ్‌లో ఆ జట్టు తీవ్రంగా పోరాడినా ఓ టమి తప్పలేదు. దీంతో ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా ట్రోలింగ్ జోరందుకున్నది. ఆ జట్టుకు పాండ్యా కొత్తగా సారథ్య బాధ్యతలు చేప ట్టారు. ఫస్ట్ మ్యాచ్‌లో కొన్ని తప్పుల వల్ల పాం డ్యాపై ప్రెజర్ పెరిగింది. ఇక రెండో మ్యాచ్ లోనూ ప్రత్యర్థి జట్టు భారీ స్కోర్ చేయడంతో పాండ్యాపై వత్తిడి మరింత డబులైంది. ఇక సోషల్ మీడియాలో అతనిపై మీమ్స్ జోరందు కున్నాయి. మేటి ముంబై జట్టు వరుసగా రెండో ఓటమి ఎదుర్కోవడంతో ఆ జట్టు యా జమాన్యంపై కూడా వత్తిడి పెరిగింది.

# ఆటగాడిగా శిఖరాలకు..

## కెప్టెన్‌గా ఒంటరి సైనికుడు




ఐపీఎల్ హీరోల్లో ఒకడైన హార్దిక్ పాండ్యా ఇప్పుడు తీవ్రమైన ట్రోలింగ్ ఎదుర్కొం టున్నాడు. టీ20ల్లో ఆల్‌రౌండర్‌గా శిఖరాలకు చేరిన పాండ్యా.. ప్రస్తుతం అందరికీ చేదయ్యాడు. ఐపీఎల్ చరిత్ర ఐదు ట్రోఫీలు గెలిచిన పాండ్యా ఇప్పుడు విమర్శకుల నోళ్లలో నానుతున్నాడు. ముంబై ఇండియన్స్ జట్టు తరఫున నాలుగు టైటిళ్లు గెలిచిన బరోడా క్రికెటర్.. ఇప్పుడు అదే జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో ఒంటరి అయ్యాడు. 17వ సీజన్‌లో కెప్టెన్‌గా రెండు మ్యాచుల్లోనూ ఓటమి చవిచూసిన పాండ్యాకు కొందరు మద్దతుగా నిలుస్తున్నారు.'రిప్ హార్దిక్ పాండ్యా, హ్యాష్‌ట్యాగ్‌కు పోటీగా 'వీ లవ్ యూ హార్దిక్' అంటూ పోస్టులు పెడుతున్నారు. దాంతో, వీ లవ్ యూ హార్దిక్ హ్యాష్ ట్యాగ్ ఇప్పుడు ట్రెండ్ అవుతోంది. మీరు ఎంత విషం చిమ్మినా.. పాండ్యా ఘనతను తక్కువ చేయలేరు అంటూ బోలెడు మంది కామెంట్లు పెడుతున్నారు. 'ముంబై, టీమిండియా విజయాల్లో పాండ్యా పాత్రను మర్చిపోయారా' అంటూ రోహిత్ అభిమానులకు కౌంటర్ ఇస్తున్నారు.

## క్రేజీ కాంబో.. జిగర్ తండా దర్శకుడితో సూర్య కొత్త సినిమా



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం శివ దర్శకత్వంలో కంగువ సినిమా చేస్తున్న ఈ చిత్రం అనంతరం ఆకాశం నీ హద్దురా ఫేమ్ సుధా కొంగరతో సూర్య43 చేయబోతున్నాడు. అయితే ఈ రెండు సినిమాలు షూటింగ్‌లో ఉండగానే సూర్య మరో స్టార్ దర్శకుడితో సినిమా ప్లాన్ చేస్తున్నాడు. ఇంతకి ఆ దర్శకుడు ఎవరో కాదు జిగర్ తండా డబుల్ ఎక్స్‌తో బ్లాక్ బస్టర్ అందుకున్న తమిళ స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు.సూర్య తన తదుపరి ప్రాజెక్ట్ కార్తీక్ సుబ్బరాజుతో చేస్తున్నాడు. దీనికి సంబంధించి అధికారిక ప్రకటనను కార్తీక్ సుబ్బరాజు పోస్టర్ ద్వారా ఎక్స్ వేదికగా ప్రకటించాడు. సూర్య44 రానున్న ఈ ప్రాజెక్ట్ సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇక ఈ సినిమాను సూర్య సొంత నిర్మాణ సంస్థ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనుంది.

## విశ్వక్‌సేన్ 10 టైటిల్, ఫస్ట్ లుక్ లాంఛ్ టైం ఫిక్స్



టాలీవుడ్ హీరో విశ్వక్‌సేన్ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. విశ్వక్‌సేన్ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి విశ్వక్ సేన్ 10 రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్‌కు మంచి స్పందన వస్తోంది.ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి. 10 టైటిల్, ఫస్ట్ లుక్‌ను రేపు ఉదయం 11:11 గంటలకు లాంఛ్ చేయబోతున్నట్టు తెలియజేస్తూ.. కొత్త లుక్ విడుదల చేశారు. విశ్వక్‌సేన చేతిలో పానను పట్టుకొని పైకి చూపిస్తున్న స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తున్నారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నాడు.



# సిద్దు జొన్నలగడ్డ టిల్లు 2 డిజిటల్ స్ట్రీమింగ్ ఏ ప్లాట్‌ఫామ్‌లోనంటే..?

టాలీవుడ్ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ నటించిన సీక్వెల్ ప్రాజెక్ట్ టిల్లు 2 నరుడా డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ డైరెక్ట్ చేశాడు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోన్న టిల్లు 2 మార్చి 29న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే సిద్దు అండ్ టీం ప్రమోషనల్ ఈవెంట్స్‌లో పాల్గొంటూ ఫుల్ బిజీగా ఉంది. టిల్లు 2 డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం దక్కించుకుంది.స్ట్రీమింగ్ రైట్స్‌ను భారీ మొత్తానికి దక్కించుకున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ప్రిన్స్ సెసిల్, మురళీధర్ గౌడ్, ప్రణీత్ రెడ్డి కల్లెం ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. టిల్లు 2లో కిక్కిచ్చే కథతో వస్తున్నాం. ట్రైలర్‌లో అది చూపించలేదు. ఈ సారి ఫస్ట్ హాఫ్, సెకండాఫ్ సమానంగా వినోదాన్ని పంచుతాయని చెప్పిన సిద్దు..

ఇంటర్వెల్ బ్యాంగ్ చాలా క్రేజీగా ఉంటుందన్నాడు. ప్రీ క్లైమాక్స్ సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. క్లైమాక్స్ షాకింగ్‌గా ఉండటమే కాదు.. ప్రేక్షకులంతా స్టన్ అవడం గ్యారంటీ అని తాజా ఇంటర్వ్యూలో చెప్పి సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాడు.టిల్లు 2 నుంచి ఇప్పటికే షేర్ చేసిన ఫన్ ట్రాక్ వీడియో, టికెటే కొనకుండా, రాధికా రాధికా, పాటలకు అద్భుతమైన స్పందన వస్తోంది. అనుపమపరమేశ్వరన్ టిల్లన్న మ్యాడ్ పార్టీ షురూ అంటూ పోస్టర్ షేర్ చేయగా.. డైరెక్టర్ మల్లిక్ రామ్.. పోయినసారి కన్నా ఈ సారి గట్టిగా తగిలేటట్టు ఉంది దెబ్బ టిల్లన్నకు. మీ దగ్గరలోని థియేటర్లలో సందడి చేయబోతున్నాడంటూ అంటూ మరో పోస్టర్ షేర్ చేసి క్యూరియాసిటీ పెంచేస్తున్నారు.సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్



బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ నిర్మిస్తోన్న ఈ మూవీకి రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో మురళీధర్ గౌడ్, ప్రణీత్ రెడ్డి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# నన్ను దిల్‌రాజుగా మార్చిన అదే రోజున ‘ఫ్యామిలీ స్టార్’తో వస్తున్నాం

టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘ఫ్యామిలీ స్టార్’. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో నేడు ఈ సినిమా నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్.ఇక ఈ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లోని శ్రీరాములు థియేటర్‌లో జరుగగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిలుగా దర్శకుడు పరశురామ్, నిర్మాత దిల్‌రాజు వచ్చి సందడి చేశారు. ఈ సందర్భంగా దిల్ రాజ్ మాట్లాడుతూ.. గీతగోవిందం కాంబోలో వస్తున్న సినిమా ఇది. దీంతో ఈ సినిమాపై ఏ రేంజ్‌లో అంచనాలు ఉన్నాయో అందరికి తెలుసు.

గీతగోవిందం కంటే ఇంకా ఎక్కువగా ఎంటర్‌టైన్‌మెంట్ ఈ సినిమాలో ఉండనుంది. ఫైట్స్, కామెడీ, భావోద్వేగాలు అన్నీ కలిపిన పక్కా సమ్మర్ ఎంటర్‌టైనర్ అవుతుంది ఈ చిత్రం. ఈ సినిమా చూశాక చాలామంది ఫ్యామిలీస్టార్స్‌లా మారతారు. నన్ను దిల్ రాజులా మార్చిన చిత్రం ‘దిల్’. ఈ చిత్రం ఏప్రిల్ 05న విడుదలైంది. దాదాపు 21 ఏండ్ల తర్వాత మళ్లీ అదే తేదీలో బ్లాక్ బస్టర్ సినిమాతో రానున్నాం అంటూ దిల్‌రాజ్ వెల్లడించారు.



# మోహన్ లాల్ రికార్డు బ్రేక్ చేసిన పృథ్వీరాజ్ సుకుమారన్

మాలీవుడ్ స్టార్ హీరో మోహన్ లాల్ టైటిల్ రోల్ పోషించిన చిత్రం మలైకోటై వాలిబన్ . లిజో జోష్ పెల్లిస్సేరీ డైరెక్ట్ చేసినీ ఈ మూవీ రిపబ్లిక్ డే కానుకగా జనవరి 25న గ్రాండ్‌గా విడుదలైంది. ఇప్పటివరకు అత్యధిక ప్రీ సేల్స్ బిజినెస్ చేసిన సినిమాగా మలైకోటై వాలిబన్ రికార్డు నమోదు చేసింది. తాజాగా ఈ రికార్డును మరో మలయాళ స్టార్ హీరో బీట్ చేశాడు. తాజాగా ఎవరూ నమోదు చేయలేని అరుదైన ఫీట్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు.ఇంతకీ ఆ హీరో ఎవరో కాదు.. పృథ్వీరాజ్ సుకుమారన్. ఈ స్టార్ హీరో నటించిన నేడు ప్రేక్షకుల ముందుకొచ్చింది. కేరళలో అత్యధిక ప్రీ సేల్స్ నమోదు చేసింది. మోహన్ లాల్ తర్వాత కేరళలో టాప్ ప్రీ సేల్స్ బిజినెస్ చేసి మరోసారి వార్తల్లో నిలిచాడు పృథ్వీరాజ్ సుకుమారన్. వాస్తవ సంఘటనల ఆధారంగా బెన్యమిన్ రాసిన నవల స్ఫూర్తితో తెరకెక్కింది. ఈ మూవీ ట్రైలర్ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. పృథ్వీరాజ్ సుకుమారన్ తన పాత్రకు ప్రాణం పోశాడని ఇప్పటివరకు వచ్చిన రివ్యూస్ చెబుతున్నాయి.బ్లేస్సీ రైటర్ కమ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో జిమ్మీ జీన్- లూయిస్, అమలాపాల్, రిక్ అబీ, ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటించారు.



## సిద్దార్థ్‌తో వెడ్డింగ్.. అదితీరావు హైదరి క్లారిటీ



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్లు సిద్దార్థ్ -అదితీ రావు హైదరి కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్న వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారని.. శ్రీరంగా పురంలోని రంగనాథస్వామి ఆలయంలో అత్యంత గోప్య ంగా వీరి వివాహం జరిగిందని వార్తలు వచ్చా యని తెలిసిందే. ఈ విషయాన్ని అధికారికంగా ధృవీకరించనప్పటికీ.. మూడు ముళ్ల బంధంతో ఒక్కటైపోయారని అంతా ఫిక్సయ్యారు. అయితే పెండ్లి వార్తలపై తాజాగా అదితీ రావు హైదరి క్లారిటీ ఇచ్చింది.మా ఇద్దరికీ పెండ్లి కాలేదు. అతడు సరే అన్నాడు.. నిశ్చితార్థం మాత్రమే అయింది.. అంటూ ఇద్దరూ ఎంగేజ్‌మెంట్ రింగ్స్ చూపిస్తున్న స్టిల్‌ను అదితీరావు హైదరి ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. చాలా అందంగా ఉన్నారు. ఇద్దరికీ శుభాకాంక్షలు.. అంటూ విష్ చేస్తున్నారు మూవీ లవర్స్, ఫాలోవర్లు, అభిమానులు. ఇప్పుడీ స్టిల్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. సిద్దార్థ్, అదితి రావు..

ఇద్దరికి ఇది రెండో వివాహం. సిద్దార్థ్ మేఘన (మొదటి భార్య) ను 2003లో వివాహమాడాడు. ఆ తర్వాత 2007లో విడాకులు తీసుకుంది. అదితీ రావు హైదరి 2002లో లాయర్, నటుడు సత్యదీప్ మిశ్రాను పెళ్లి చేసుకుంది. 2012లో విడాకులు తీసుకుంది.సిద్దార్థ్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో వస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇండియన్ 2లో కీ రోల్ పోషిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. అదితీరావు గాంధీ టాకీస్‌లో నటిస్తుండగా షూటింగ్ దశలో ఉంది. ఇంగ్లీష్ ప్రాజెక్ట్ తోపాటు టీవీ పీరియాడిక్ డ్రామా సిరీస్ హీరామండిలో నటిస్తోంది.

## గోద్రా ఘటనపై 12 ఫెయిల్ హీరో కొత్త సినిమా.. ఇంట్రెస్టింగ్‌గా ‘ది సబర్మతి రిపోర్ట్’ టీజర్




బాలీవుడ్ నటుడు విక్రాంత్ మస్సే గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గతేడాది వచ్చిన 12 ఫెయిల్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. ఈ సినిమా ప్రేక్షకులతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే కాకుండా పలు అవార్డులను కూడా గెలుచుకుంది. అయితే ఈ సినిమా అనంతరం విక్రాంత్ మస్సే మరో సంచలన చిత్రం చేస్తున్నాడు. విక్రాంత్ మస్సే, రాశీ ఖన్నా, రిద్ధి డోగ్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ‘ది సబర్మతి రిపోర్ట్’ ఈ సినిమాకు రంజన్ చందేల్ దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ స్టార్ నిర్మాత ఏక్తా కపూర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు.ఇక ఈ టీజర్ చూస్తే..

గుజరాత్‌లోని గోద్రా రైల్వే స్టేషన్‌లో జరిగిన మరణకాండపై ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.ఇంతకీ ఏం జరిగిందంటే..2002లో ఫిబ్రవరి 27న గుజరాత్‌లోని గోద్రా రైల్వేస్టేషన్ నుంచి అహ్మదాబాద్‌కు వెళ్లేందుకు సబర్మతి ఎక్స్‌ప్రెస్ రైలు బయలుదేరుతుండగా ఎవరో చైన్ లాగడంతో రైలు నిలిచిపోయింది. ఒక్కసారిగా కొన్ని బోగీలపై రాళ్ల వర్షం మొదలైంది. ఎవరో దుండగులు ఓ బోగీపై పెట్రోల్ చల్లి నిప్పు పెట్టారు. దాంతో ఆ బోగీలోని 59 మంది సజీవదహనమయ్యారు. ఈ రైలు అయోధ్య నుంచి తిరిగి వస్తున్న యాత్రికులతో ఉంది. ఆ ఘటనను ఆధారంగా చేసుకుని ఈ సినిమాని రూపొందిస్తున్నారు. గోద్రా ఘటన అనంతరం అల్లర్లు గుజరాత్ అంతటా వ్యాపించాయి. ఈ అల్లర్లలో వెయ్యి మందికి పైగా మరణించారు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com